# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
ఆదివారం 15, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




వివరాలు లోపలి పేజీల్లో...

## శివరాత్రికి ఆలయాలు ముస్తాబు








# సీపీఐకే.. కొత్తగూడెం మేయర్

2వ పేజీలో...

**సీఎం చర్చలతో వీడిన ఉత్కంఠ**

**సిపిఐకి మేయర్, కాంగ్రెస్‌కు డిప్యూటీ మేయర్ పదవి**

**నేడు అభ్యర్థుల పేర్లు అధికారికంగా ప్రకటన**

**రేపు కొలువు తీరానున్న పాలకవర్గం**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**
నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ తొలి మేయర్ పీఠాన్ని ఎవరు దక్కించుకుంటారనే విషయం ఉత్కంఠ భరితంగా మారినా కానీ ఎట్టకేలకు తెరపడింది. సీఎం రేవంత్ రెడ్డితో సిపిఐ నేత పల్లా వెంకటరెడ్డి జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దింతో కొత్తగూడెం కార్పొరేషన్ కొత్త పాలకవర్గం సోమవారం కొలువు తీరనుంది. ఈ ఒప్పందంలో భాగంగా మేయర్ పదవిని సిపిఐ కి, డిప్యూటీ మేయర్ పదవిని కాంగ్రెస్కు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే రెండు పార్టీల నుండి మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే కొత్తగూడెం కార్పొరేషన్ స్థానాన్ని దక్కించుకోవాలని ఉద్దేశంతో సిపిఐ, కాంగ్రెస్ లు ఒంటరిగానే పోటీ చేసినా కానీ రెండు పార్టీలకు సమాన స్థానాలు రావడంతో.. అదేవిధంగా సిపిఐ కి టిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇవ్వనున్నట్లు కేటీఆర్ ప్రకటించడంతో ఎట్టకేలకు




2వ పేజీలో...

**హైకోర్టు తీర్పులకనుగుణంగా కట్టుదిట్ట చర్యలు**

**ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ ల ధృవీకరణ**

**"నో కన్‌స్ట్రక్షన్ జోన్" గా డిక్లేర్ చేసేందుకు ఏర్పాట్లు**

**ఇప్పటికే చెరువులో నిర్మించిన వాటిపై ఉన్నతస్థాయి కమిటి**

**కోర్టులో ఉన్న సర్వే నెంబర్‌లో "ఎల్ఆర్ఎస్" నిలుపుదల**

**తక్షణం దీనిపై "ఎటిఆర్" పంపాలని కలెక్టర్ ఆదేశం**

**మున్సిపల్ అధికారులకు రాజధాని నుంచి స్పష్టమైన ఆదేశాలు**

**విచ్చలవిడిగా మట్టి నింపేస్తున్నా పట్టించుకోని యంత్రాంగం**

# దొంతికుంట అక్రమాలపై ఇక.. ఉక్కుపాదం

**అశ్వారావుపేట, ప్రభాతవార్త : అశ్వారావుపేట పట్టణ నడిబొడ్డు దొంతికుంట చెర్వుని ఆనుకుని ఉన్న "లోతట్టు పట్టా భూముల్లో" ఇక అడ్డగోలుగా భవన నిర్మాణ అనుమతులివ్వరాదని స్థానిక మున్సిపాలిటీకి రాజధాని నుంచి అత్యవసర మౌఖిక ఆదేశాలందినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం.**

దాదపు రూ.25కోట్లకు పైగా విలువ చేసే ఈ పట్టా నెంబర్ల రెవెన్యూ రికార్డు స్వరూపాన్ని గమనిస్తే.,మనకు చాలా స్పష్టత గోచరిస్తుంది. పై పంక్తిలో చెప్పుకున్నట్లు కొన్ని ప్రధాన సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములు కాకుండా ప్రైవేటు పట్టాలే అయినప్పటికీ.,పహణీల్లో (ఖాస్రా) మాత్రం ఇవి "దొంతికుంట చెర్వు లోతట్టు పట్టా నెంబర్లు" అని వర్గీకరించబడ్డాయి. అంటే "తరి" అని వివరించారు. అందువల్ల



15వ పేజీలో...

## రంగునీళ్లకు నోచలేదా..
# నందీశ్వరా..?

**శివాలయం ప్రాశస్త్యాన్ని తెలిపే నంది విగ్రహాలకు పరాభవం**

**మహాశివరాత్రి సందర్భంగా కనీసం రంగులు వేయకుండా వదిలేసిన వైనం**

**దుమ్ము,ధూళితో వెలవలెబోతున్న నంది విగ్రహాలు**

**ఈవో, ఆలయకమిటీ తీరుపై సర్వత్రా విమర్శలు**

**భక్తుల మనోభావాలను కించపరిచడమే అంటున్న మండలవాసులు**

**అధికారులు తక్షణమే చర్యలు**

కూసుమంచి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :

# కొంపముంచిన కృష్ణ రాజకీయం

**సొంత పార్టీలోనే శకుని పాచికలు**

**కాంగ్రెస్ కంచుకోటకు బీటలు పారించిన సీనియర్లు**

**గెలిచే అవకాశం ఉన్నా... ఓటమిపాలైన తీరు**

**డబ్బుల పంపకాల్లో భారీగా చేతివాటం**

**నచ్చిన వారికే టికెట్లు.. అందుకే ఈ ఇక్కట్లు**

**ఓటమి పై మంత్రి బండబూతులు...**

2వ పేజీలో...

**ఎంపీ, మంత్రులను సైతం బురిడీ కొట్టించిన రాజకీయ ముసుగులో దొంగలు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో అధికారంలో తమ పార్టీ ఉంది... తమ పార్టీ తరఫున ఎవరిని బరిలో నిలబెట్టిన వారు కచ్చితంగా గెలుస్తారు.. పార్టీ కోసం పనిచేసిన వారు అయినా కాకపోయినా తమకు

# దొంతికుంట ఆక్రమణలపై ఇక ఉక్కుపాదం

## మొదటి పేజీ తరువాయి..

ఇక్కడ భవిష్యత్తులో ఏదేని భవన నిర్మాణాలకు అనుమతులివ్వాలంటే చాలా లోతైన అధ్యయనం తర్వాత మాత్రమే వాటి పరిశీలన చేయాలని కూడా సూచనలు వచ్చాయట. దీనికి సంబంధించిన సాంకేతిక అవరోధాలిలా ఉండబోతున్నాయి.

### ఇంతకీ "ఎఫ్‌టిఎల్" ఎక్కడిదాకా

ఫుల్‌ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టిఎల్) నిర్ధారణకు ఈ ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా చేపడుతున్న ప్రమాణాలేమిటో చర్చించాల్సిన అవసరం కనిపిస్తున్నది. నిజానికి సాగునీటి పరిభాషలో ఏదేని ఒక చెర్వులో ఎంతమేర నీరొచ్చి చేరుతుందో ఎక్కడి దాకా పోటెత్తి ఉటుందో గడచిన 70ఏళ్ళ డాటా తీసి.,దాని సరాసరి గణాంకాల ద్వారా వచ్చిన ఫలితాన్నే ఫుల్‌ట్యాంక్ లెవెల్ అంటారు. కానీ మరో వాడుకలోని పద్ధతి దీనికి భిన్నంగా ఉంటుంది. ఎలా అంటే ఉదాహరణకు దొంతికుంట చెర్వు కోసం సర్వే నెంబర్: 1349లో ప్రభుత్వం కేటాయించిన విస్తీర్ణం 23ఎకరాల38 కుంటలుగా ఉండగా., ఈమొత్తం వర్షపు నీటితో నిండిపోతే ఇందులో పట్టిన సాగునీరు దీన్ని దాటుకుని బయటికి పొర్లినా.,ఆ 23ఎకరాల38 కుంటల హద్దులు మాత్రమే ఎఫ్‌టిఎల్ గా నిర్ధారిస్తున్నారు. అంటే పోటేసిన నీటిని ఇందులోకి తీసుకోరు. ఈ కేటాయింపు విస్తీర్ణానికి అంచుల నుంచి ఇది 10 హెక్టేర్లు మాత్రమే అయినందున 9మీటర్ల వరకూ బఫర్‌జోన్ తీసేసి ఆ తర్వాత కన్‌స్ట్రక్షన్ జోన్‌కి అనుమతినిస్తారు. ఐతే ఇక్కడ ఇంకో సమస్య ఉన్నది. 02.08.2016 తేదీన ఇదే ఇరిగేషన్ వారు ఆర్‌టిఐ కింద ఇచ్చిన సమాచారం మేరకు చూస్తే దొంతికుంట చెర్వు విస్తీర్ణం 29ఎకరాల 14 కుంటలుగా ఉన్నది. కాబట్టి ముందు ఈ లెక్క తేలాలి. అప్పటిదాకా బఫర్‌జోన్ నిర్ధారణ కాదు. 10 హెక్టేర్లు దాటిపోతే లెక్కలు తార్‌మార్ అవుతాయి. దీనికితోడు ఓవర్‌ఫ్లో ని కూడా పరిగణలోకి తీసుకుని ఈ జోన్‌ని ప్రకటించాలనుకుంటే మాత్రం ఇది ఎంతదూరం వచ్చి ఆగుతుందో చెప్పలేం. అంతేకాదు ఎఫ్‌టిఎల్, ట్యాంక్ బెడ్, బఫర్‌జోన్, ఈమూడింటినీ కట్టుదిట్టంగా నిర్ధారించాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే ఇందాకే చెప్పుకున్నట్లు చెర్వుకి ఎంతైతే విస్తీర్ణం కేటాయింపబడుతుందో ఆ హద్దులే ఎఫ్‌టిఎల్ కాజాలవు. వరదనీటి పోటు ఎందాకా ఉంటుందో శాస్త్రీయంగా నిర్ధారింపబడిన తరువాత మాత్రమే దొంతికుంటకు ఆనుకుని ఉన్న పట్టా నెంబర్లలో నిర్మాణ అనుమతులకు సావకాశం చిక్కుతుంది. కాబట్టి ఇక్కడ ఇప్పట్లో ఎలాటి ప్రైవేటు వ్యవహారాలూ సాగవు. అంతే కాదు మట్టి ఫిల్లింగ్‌ని కూడా ఆపాలని ఆదేశాలందినట్లు తెలిసింది.

### కోర్టు కేసులతో ఎల్‌ఆర్‌ఎస్ నిలిపివేత

ఇదిలా ఉండగా ఇదే చెర్వుకి ఆనుకుని ఉన్న మరో పట్టా నెంబర్‌లోని ఆస్తి ప్రస్తుతం కోర్టు కేసుల్లో విచారణలో ఉన్నందున "ఎల్‌ఆర్‌ఎస్" ని నిలిపివేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. రిట్‌పిటిషన్ నెంబర్: 9858/2025 ద్వారా పిటిషనర్లు హైకోర్టుని ఆశ్రయించారు. ట్రయల్‌కోర్టులో తమ ఓఎస్ పెండింగ్ ఉండగా ఎల్‌ఆర్‌ఎస్ కి ప్రతివాదులు దరఖాస్తు చేశారని, అందువల్ల దాన్ని నియంత్రించాలని అందులో కోరడంతో.,రిట్ డైరెక్షన్ వచ్చింది. ఈనేపథ్యంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ వారి ఆర్‌సి నెంబర్: ఇ3/4512/2025 తేదీ : 06.12.2025 తో కొత్తగూడెం ఆర్‌డిఓ కి లేఖ పంపారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని అందులో సూచించగా.,ఆర్‌సి నెంబర్: ఎఫ్/2570/2025 తేది: 19.12.2025 ప్రకారం అశ్వారావుపేట తహశీల్దార్ నుంచి ఏక్షన్‌టేకెన్ రిపోర్ట్ (ఎటిఆర్) సమర్పించాలని ఆర్‌డిఓ ఆదేశించడంతో పీటముడి పడింది.

### అక్రమ నిర్మాణాలను ఉపేక్షించరాదు : రాష్ట్ర హైకోర్టు

చెర్వులు లేదా నదుల కు సంబంధించిన ఎఫ్‌టిఎల్, ట్యాంక్/రివర్‌బెడ్, బఫర్ జోన్ వంటి నిషేధిత ప్రాంతాల్లోని అక్రమ భవన నిర్మాణాలను ఉపేక్షించవద్దని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిన విషయం తెలిసిందే. పి.శంకర్రావు జీవన్ వర్సెస్ స్టేటాఫ్ తెలంగాణా కేసులో రిట్‌పిటిషన్ నెంబర్: 27110/2024 ద్వారా జస్టిస్ సివి.భాస్కరరెడ్డి బెంచ్ ఈ తీర్పులో చాలా కఠినంగా ఉండాలని ప్రభుత్వ యంత్రాంగానికి గట్టిగా చెప్పింది. నిజానికి అది మూసీ పరివాహక సమస్య అయినప్పటికీ.,ఇదే నిబంధనలు ప్రతీ వాటర్‌బాడీకీ వర్తిసాయి కాబట్టి ఈదొంతికుంట కు కూడా ఉదహరించడం జరుగుతున్నది. ఆ తీర్పులో ఏం చేప్పారంటే.,ఏదేని వాటర్‌బాడీకి ఆనుకుని (రివర్‌బెడ్/ట్యాంక్‌బెడ్, ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్) ఉన్న లోతట్టు పట్టా భూముల లేదా శిఖం పట్టాల యజమానులకు థరో సర్వేద్వారా తక్షణం నోటీస్‌లిచ్చి, అవసరమైన పక్షంలో వారినుంచి ప్రభుత్వం ఆ భూమిని పరిహారమిచ్చి సేకరించాలని (ల్యాండ్ ఏక్విజేషన్) పేర్కొన్నారు. ఎవరైనా బఫర్‌జోన్‌లో గానీ, రివర్‌బెడ్ ఏరియాలో గానీ, ఎఫ్‌టిఎల్ లో గానీ అక్రమంగా భవన నిర్మాణాలు సాగిస్తే తెలంగాణా భవన నిర్మాణ నిబంధనలు 2012 జిఓ ఎంఎస్ నెంబర్: 168ఎంఎఅండ్‌యుడి/ తేది: 07.04.2012 కి లోబడి వాటిని తొలగించాలని తీర్పులో స్పష్టం చేశారు. పైగా ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులకు రక్షణ అందించాలని సయితం అందులో పొందుపరచడం విశేషం. ఇంకో ముఖ్యమైనది కూడా ఇందులో ఉన్నది. ఎంసిహెచ్ వర్సెస్ ఫిలోమెనా ఎడ్యుకేషన్ ఆఫ్ ఇండియా కేసులో డివిజన్ బెంచ్ మార్గదర్శకాలను, ప్రస్తుత కేసులో ట్రయల్‌కోర్ట్ (కింది కోర్ట్) సర్క్యులర్ ఇన్‌స్ట్రక్షన్స్ బైదిస్‌కోర్ట్ ఆర్‌ఓసి నెంబర్ 141రిజిస్ట్రార్ జ్యుడిషియల్ తేదిః08.11.2023 ద్వారా జారీ చేయబడిన సూత్రాలకనుగుణంగా ఇంజక్షన్లు, స్టేలు, ఇచ్చే సందర్భంగా శ్రద్ధగా పరిగణలోకి తీసుకోవాలని నొక్కి చెప్పడంతో పాటు.,ఎవరైనా చెర్వు ఆక్రమణకు పాల్పడితే వారిపై తెలంగాణా ఇరిగేషన్ ఏక్ట్ 1357 ఫస్లీ/వాల్టాఏక్ట్ 2002 ద్వారా క్రిమినల్ కేసులు కూడా పెట్టుకోవచ్చని న్యాయస్థానం తన తీర్పులో స్వేచ్ఛనిచ్చింది. ఈ దొంతికుంట ఆక్రమణలు, మట్టి నింపడాలు వంటి చర్యలపై ప్రభాతవార్త ఇకపై రోజూ చట్టపరిధిలో కథనాలను అందించనున్నది.

---

# సిపిఐకే కొత్తగూడెం మేయర్

## మొదటి పేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి సిపిఐ నేతలతో చర్చ జరిపి ఈ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ చేతిలో నుండి కొత్తగూడెం జారిపోకుండా ఉండేందుకు ఆలోచించి శాసనసభ ఎన్నికల్లో కలిసి పనిచేసి సాధించిన విజయాలను దృష్టిలో పెట్టుకొని ఈ రెండు పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ టిఆర్ఎస్ తో జతకట్టి సిపిఐ ఒంటరిగా కొత్తగూడెం పీఠాన్ని కైవసం చేసుకుంటుందో అని ఆలోచించి సీఎం రేవంత్ రెడ్డి చర్చలకు పిలిచి ఎట్టకేలకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది దీంతో హాట్ టాపిక్ గా మారిన కొత్తగూడెం సిపిఐ కి అని నిర్ధారణ జరిగింది.

---

# శివ కళ్యాణ మహోత్సవానికి ముస్తాబవుతున్న కోటగుళ్లు

**-నేటి నుండి 17 వరకు మహ శివరాత్రి ఉత్సవాలు**

**-జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు..**

**-భారీ ఏర్పాట్లు చేస్తున్న కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ**

**-శివ కళ్యాణ మహోత్సవానికి హాజరుకానున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు మహాశివరాత్రి శివ కళ్యాణ మహోత్సవానికి ముస్తాబవుతుంది. కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా శివరాత్రి మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తుంది.

**-మహాశివరాత్రికి మూడు రోజుల ఉత్సవాలు..**

శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈనెల 15 ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు గంగాధర్, నాగరాజులు పూజా కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. 15 రాత్రి మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఎనిమిది గంటలకు శివ కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ధర్మకర్తలు అట్లూరి వెంకటలక్ష్మి ్మ నరసింహారావు పావన రాజ్యలక్ష్మి ్మ దంపతులు నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి 12 గంటల సమయంలో లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. ఇదే రోజు జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. తెల్లవారు 16 ఉదయం స్వామివారికి మహా అన్నపూజ కార్యక్రమం జరగనుంది, అదేవిధంగా 17 మంగళవారం సాయంత్రం పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు జరుగుతుంది.

**-హాజరుకానున్న ప్రముఖులు..**

శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అదేవిధంగా ఆలయ పోషకులు నిజామాబాద్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతులు, లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలిత దేవి దంపతులు, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లక్ష్మీ ్మ దంపతులు, గంగాధర తహసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు శివ కళ్యాణ మహోత్సవానికి హాజరు కానున్నారు.

---

# కొంపముంచిన కృష్ణ రాజకీయం

## మొదటి పేజీ తరువాయి..

నచ్చిన వారైతే చాలు.. డమ్మీలను నిలబెట్టిన జనం ఓట్లు వేస్తారని అత్యుత్సాహం ప్రదర్శించిన కొత్తగూడెం కాంగ్రెస్ సీనియర్ నాయకుల తీరు ఇప్పుడు ఆ పార్టీకే ముప్పు వాటిల్లింది. కుళ్ళు రాజకీయాలకు తెరలేపడంతో దాదాపు అన్ని స్థానాల్లో గెలిచే సత్తా ఉన్నా కానీ ఓటమి చవి చూడక తప్పలేదు. తాము సీనియర్ నాయకులు.. తమకు ఫాన్స్ ఫాలోయింగ్ ఎక్కువనే ఉంది.. తాము చెప్తే కచ్చితంగా ప్రజలు ఓట్లు వేస్తారు.. అని రాష్ట్ర అధినాయకత్వం తో పాటు మంత్రులు ఎంపీని సైతం నమ్మించి అంతా తాము చూసుకుంటామని చెప్పి పార్టీ అభ్యర్థుల ఓటమికి కారకులయ్యారని చెప్పక తప్పదు... అన్నిచోట్ల మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో సునాయాసంగా విజయపరంపరను కొనసాగించిన అధికార కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెంలో మాత్రం బోర్లా పడింది. సరైన నాయకత్వం లేకపోవడం సీనియర్ నాయకుల మధ్య పొంతన సఖ్యత ఐక్యత ఉండకపోవడంతో ఎవరికి వారు యమునా తీరే అన్నట్లుగా ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా చూపెడుతున్నాయి. దాని పర్యావసానమే ఎన్నికల ఫలితాలే అని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

### కొంపముంచిన కృష్ణ గుంపు రాజకీయం..

కొత్తగూడెంలో తాజాగా జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో గిర్నీ రాజకీయం ఇప్పుడు ఆ పార్టీ కొంపముంచినట్లయింది. గెలిచే అవకాశాలు నూటికి నూరు శాతం ఉన్న కానీ కొంత మంది బడా నాయకులమని చెప్పుకొని తిరిగే వారి అనాలోచిత నిర్ణయాల వల్ల పార్టీ ఘోరంగా భంగపాటుకు గురైందని సొంత పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపిక నాటి నుంచి నామినేషన్లు పూర్తయిన తర్వాత ప్రచార సమయంలో సైతం వారు చెప్పినట్లే జరగాలని సూచిస్తూ అంతా తామే చూసుకుంటామని చెప్పి మొత్తం 60 డివిజన్లకు 40 నుంచి 50 డివిజన్లో గెలిచే సత్తా ఉన్నా కానీ 22 డివిజన్లకే పరిమితమయ్యేలా ఈ ప్రబుద్ధులు చేశారంటూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండి పడుతున్నారు.

### డమ్మీ అభ్యర్థులతో ఓటమి..

కార్పొరేషన్ లో గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నా కానీ, అభ్యర్థులు ఎంపికల్లో కూడా సదరుకు పార్టీ సీనియర్ నాయకులు రాంగ్ స్టెప్ వేశారని చెప్పక తప్పదు. పార్టీ కోసం ఎప్పటి నుంచో పనిచేస్తున్న వారిని కాదని గెలుపు గుర్రాలను సైతం పక్కనపెట్టి తమకు నచ్చిన వారిని, అదేవిధంగా కొన్ని వార్డుల్లో గెలిచే అవకాశాలు ఉన్నా కానీ డమ్మీలను నిలబెట్టి చేతులు దులుపుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంపీ, మంత్రులను సైతం సీనియర్ నాయకులు బురిడీ కొట్టించి తాము చెప్పిన అభ్యర్థులు నిలబెడితే కచ్చితంగా గెలుస్తారని వారికి మాయమాటలు చెప్పి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ఆ పార్టీ కార్యకర్తలు బహిరంగా చర్చించుకుంటున్నారు.

### అధికారంలో తమ పార్టీ ఉంది...

తాము కచ్చితంగా గెలిచి తీరుతున్నామని అహంకార భావంతోనే అభ్యర్థులు ఎంపికల్లో అలసత్వం వహించి గెలిచే వారిని కాదని ఇతరులను బరిలో నిలబెట్టడంతో పార్టీ క్యాడర్ లో కూడా అసంతృప్తి నెలకొంది.

డబ్బుల పంపకాల్లో కూడా చేతివటం కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో ఉండే అభ్యర్థులు పార్టీ తరఫున ఓటర్లకు తాయిలాలు పంచడం ప్రతి ఒక్కరికి తెలిసిందే. చాలా వరకు పార్టీపై బరిలో ఉండే అభ్యర్థిపై అభిమానం ఉన్నా కానీ, తమకు ఏ పార్టీ వారు ఎక్కువ డబ్బులు ఇస్తే, ఓటర్లు వారి వైపు మొగ్గు చూపుతారనేది నానుడి. అయితే కాంగ్రెస్ పార్టీ తరపున డబ్బులు పంపకాల్లో కూడా సదరు సీనియర్ నాయకులు చేతివాటం ప్రదర్శించారని, కావాలనే డబ్బులు పంచకుండా నొక్కేశారని పార్టీ శ్రే ణులు ఆరోపిస్తున్నారు. గెలిచే అవకాశాలు ఉన్నా కానీ డబ్బులు పంపకాల్లో సదరు వ్యక్తులు చేసిన తప్పిదం వల్లనే ఓటమిపాలయ్యారని ఓడిన అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. నచ్చిన వారికి టికెట్లు ఇవ్వడంతో ఈ ఇక్కట్లు వచ్చి పడ్డట్టు తెలుస్తుంది.

## కేశవాపురంలో మన్నేపల్లి వెంకటేశ్వరరావు వర్ధంతి సభ

*తల్లాడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో మన్నేపల్లి వెంకటేశ్వరరావు





25వ వర్ధంతి సభను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మన్నేపల్లి రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన్నేపల్లి వెంకటేశ్వరరావు మరణించి 25 సంవత్సరాలు గడిచిన ఆయన సేవలు మరువలేనివన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమాలను నిర్మించి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలకు వ్యతిరేకంగా పోరాడటమే ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నున్నా నాగేశ్వరరావు, మాచర్ల భారతి, బొంతు రాంబాబు, శీలం సత్యనారాయణరెడ్డి, తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, షేక్ నన్నేసాహెబ్, చల్లా నాగేశ్వరరావు, పాటిబండ్ల సత్యనారాయణ, మన్నేపల్లి అర్జున్‌రావు, మన్నేపల్లి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు : సర్పంచ్ పులి వెంకన్న

*నెల్లికుదురు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో నెల్లికుదురులో మొదటి ప్రాధాన్యతగా పారిశుద్ధ్య పనులను గుర్తించి ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను చేపడుతున్నట్లు స్థానిక సర్పంచ్ పులి వెంకన్న తెలిపారు.శనివారం గ్రామంలోని 11,12 వార్డుల్లోని సైడ్‌కాలువల్లోని చెత్తా,చెదారం వంటి పెరుకుపోయిన మట్టిని తొలగిస్తూ కాలువలను శుభ్రం చేసె కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...తాము సర్పంచ్‌గా బాద్యతలు చేపట్టిన రోజునుండి గ్రామంలో వీధిలైట్లు,సైడ్‌కాలువలపై గతంలో నిర్మించిన కల్వర్టులు శిథిలమై సైడ్‌కాలువల్లో కూలిపోయి,నీటికి అటంకం కలుగుతున్న నైద్యంలో తక్షణమే పాత కల్వర్టుల స్ధానంలో నూతనంగా కల్వర్టుల ఏర్పాటు,సైడ్ కాలువలను శుభ్రం చేయించడం వంటి పారిశుద్ధ్య పనులు చేయడంతో నేడు కాలువల ద్వార నీరు సులభంగా ఏలాంటి అటంకం లేకుండా బయటికి వెళ్ళిపోతున్నాయన్నారు.గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా సైడ్ కాలువలు శుభ్రం చేసిన తరువాత దోమల బెడదలేకుండా,ఫాగింగ్ చేయించడంతోపాటు బ్లీచింగ్ చేయిస్తూ,ఎల్లవేళల గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకుపోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యులు బండి యాకయ్య,గ్రామపంచాయతీ కారోబార్ రవి,వార్డు ప్రజలు వరిపెల్లి లక్ష్మయ్య పారిశుద్ధ్య సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## పోరాటాల నిప్పు కణిక.గుమ్మడి నరసయ్య కు డాక్టరేట్..

### శుభాకాంక్షలు తెలిపిన కొణిజర్ల మండల ప్రజా నాయకులు..

*కొణిజర్ల ఫిబ్రవరి 14 ప్రభాత వార్త:*

నిస్వార్థ ప్రజా పోరాటాల నిప్పు కణిక ,పీడిత ప్రజల ఉద్యమ గొంతుక, ప్రజా సేవే ఊపిరిగా ఉద్యమ పంథాలో హర్నిశలు శ్రమిస్తూ పోరాడుతున్న




ఇల్లెందు నియోజకవర్గానికి ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలు అందించిన ఉత్తమ కమ్యూనిస్ట్ గుమ్మడి నరసయ్య కు ప్రముఖ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ చెన్నై వారి నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా వారికి శనివారం నాడు కొణిజర్ల మండలానికి చెందిన పలువురు ప్రజా నాయకులు, ప్రజలు విప్లవ హర్షాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థ ప్రజా నిప్పు కణిక, ఆదర్శ కమ్యూనిస్ట్ గుమ్మడి నరసయ్య సేవలు భవిష్యత్తు తరాలకు ఆదర్శం అని కొనియాడి.దేవుని ఆశీస్సులతో మంచి ఆరోగ్యం ఇచ్చి ప్రజా పోరాటల్లో మార్గం చూపే జ్యోతిగా విలసిల్లాలని ఆకాంక్షి ంచి,విప్లవాభినందనలు తెలిపారు.

## వైరా కాంగ్రెసులో కట్టప్పలు

### “8 వార్డుల్లో పొడుచుకున్న వెన్నుపోట్లు అయినా 3 వార్డుల్లో గెలిచిన కాంగ్రెస్ మరో 5 వార్డుల్లో కాంగ్రెస్ పరాజయం

*వైరా టౌన్ ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో కట్టప్పలు తెరమీదకు వచ్చారు. మున్సిపాలిటీలోని 8 వార్డుల్లో మూడు కాంగ్రెస్ వర్గాలు వెన్నుపోటుకు కత్తులు దూసుకున్నాయి. అయితే 3 వార్డుల్లోని కాంగ్రెస్ అభ్యర్థులు ఈ వెన్నుపోట్ల కత్తుల గాయాల నుంచి సురక్షి తంగా బయటపడ్డారు. మరో 5 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు వెన్నుపోటు రాజకీయాలకు బలయ్యారు. వైరా మున్సిపాలిటీలోని 6, 7, 8, 9, 10, 11, 12, 15 వార్డుల్లో వెన్నుపోటు రాజకీయం జరిగిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాపా చంద్రకళ, 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పణితి సైదులు, 8 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నాగేశ్వరరావు, 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కట్ల సంతోష్, 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు త్రివేణి, 11 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొల్లి రమేష్, 12 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిని మిట్టపల్లి కృష్ణవేణి, 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాంపూడి రాజ్యలక్ష్మి పై వెన్నుపోట్లు రాజకీయాలు జరిగాయని ప్రచారం జరుగుతోంది.అయితే వెన్నుపోట్ల రాజకీయాల నుంచి 6, 7, 9 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థుల సురక్షి తంగా మంచి మెజార్టీతో బయటపడ్డారు. 8, 10, 11, 12, 15 వార్డులోని కాంగ్రెస్ అభ్యర్థులు కట్టప్పల వల్ల ఓటమిని చవిచూశారు. 6,8, 9,10,11,15 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించేందుకు ఓ బలమైన వర్గం ప్రయత్నించిందని ప్రచారం జరుగుతోంది. అయితే వారి ప్రయత్నాలు 8,10, 11, 15 వార్డుల్లో సఫలీకృతమయ్యాయి . 6,9 వార్డుల్లో వారి ప్రయత్నాలు విఫలమయ్యాయి. 9వ వార్డులో బలమైన వర్గం చేసిన వ్యతిరేకతకు ప్రతిగా 12వ వార్డులో మరో బలమైన వర్గం వెన్నుపోటు పొడిచిందని ప్రచారం జరుగుతుంది. 7వ వార్డులోని కాంగ్రెస్ అభ్యర్థి పై అక్కడ టికెట్ ఆశించి భంగపడిన అధికార పార్టీ కి చెందిన మంత్రి వర్గం వారు వెన్నుపోటు పొడిచేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు.నాకు దక్కనిది ఎవరికి దక్కకూడదని ఉద్దేశంతో ప్రతిపక్షాలతో కలసి కుట్రలు చేసిన వారికి బుద్ధి చెప్పటం ఖాయమని. ప్రతి సారి అధిక్నారలో ఉండి వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్య అని కాంగ్రెస్ వెన్నుపోటు రాజకీయాలు వైరాలో సంచలనంగా మారాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం చైర్మన్ విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందా, లేదా ఇలాంటి వెన్నుపోట్ల వ్యవహారంతో ఇరుకున పడుతుందా తెలియాలంటే వేచి చూడాల్సిందే మరి.






## జమలాపురంలో కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడి

### 9 కార్లు 23 మోటార్ సైకిల్లు నగదు రెండు కోళ్లు స్వాధీనం

### పోలీసుల అదుపులోకి 20 మంది చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసిపి సారంగపాణి

*ఎర్రుపాలెం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని జమలాపురం గ్రామ శివారు ప్రాంతంలోనీ ఓ మామిడి తోటలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు దాడి చేశారు. స్థానికంగా ఉన్న ఓ నాయకుడు తన జన్మదిన వేడుకలకు మామిడి తోటను డెన్ గా ఉపయోగించి కోడి పందాలు విందులు వినోదాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. పెద్ద ఎత్తున హాజరైన తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలకు చెందిన బడాబాబులు ఈ వేడుకలతో పాటు అక్కడ ఏర్పాటు చేసిన పేకాట కోడిపందాల లో పాల్గొన్నట్లు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు







అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వైరా ఏసిపి సాదుల సారంగపాణి నేతృత్వంలో మధిర సీఐ డి మధు, స్థానిక ఎస్ఐ ఎం రమేష్ వ్యూహాత్మకంగా ఆ ప్రాంతానికి చేరుకున్న పోలీసులకు ఆదిలోనే హంసపాదు ఎదురయింది. పోలీసులు వస్తున్నారని సమాచారాన్ని గుర్తించిన వారు పరారయ్యారు. ఈ క్రమంలో 9 కారులను 23 మోటార్ సైకిళ్లను 20 మంది ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 43300 నగదును రెండు కోళ్లను స్వాధీనం చేసుకొని ఏర్రుపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అర్ధరాత్రి చీకటిలో జరిగిన ఈ ఆపరేషన్ ఆద్యంతం పోలీసులకు విధి నిర్వహణ బాధ్యతలను ప్రస్ఫుటపరిచింది అని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా శనివారం వైరా ఏసిపి తో పాటు మధిర రూరల్ సీఐ డీ మధు ఎస్సైలు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. అనంతరం ఎరుపాలెం పోలీస్ స్టేషన్లో అదుపులోకి తీసుకున్న 20 మంది ని విచారించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి సారంగపాణి మాట్లాడుతూ అర్ధరాత్రి నిర్వహించిన వేడుకలకు సంబంధించి అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వెల్లడించారు. ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉన్న ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతమైన బందోబస్తును నిర్వహిస్తున్నామని అక్రమ ఇసుక గ్రావెల్ రవాణా నిషేధిత కోడి పందాలు పేకాట ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట పరిధిలో కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో పోలీస్ రికార్డులలో ఉన్నవారు పట్టుపడితే వారిపై పోలీస్ షీట్లను తెలుస్తామని హెచ్చరించారు. ప్రజలు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన నేర సంబంధ విషయాలకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించాలని శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసులు చేస్తున్న బాధ్యత నిర్వహణలకు తోడ్పాటు అందించాలని ఎసిపి కోరారు. ఈ సమావేశంలో మధిర టౌన్ రూరల్ బోనకల్ ఎస్సైలు పాల్గొన్నారు.

# గౌరవరంలో ఘనంగా ముత్యాలమ్మ పండుగ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మండల పరిధిలోని గౌరవరం గ్రామంలో



గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా నిర్వహించే అమ్మవారి జాతరను గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో శుక్ర శనివారాలు రెండు రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు గ్రామస్తులంతా



సుఖ సంతోషాలతో పాడిపంటలతో జీవించాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో డప్పు వాయిద్యాలతో మేళా తాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించారు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్యామల రవివర్మ కనితి రాముడు శ్యామల సూర్యనారాయణ శ్యామల ముత్తయ్య సున్నం గంగరాజు పూజారులు గుమ్మడి రమేష్ ఊయక కన్నయ్య రాజు పలువురు గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులపాటు నీటి సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరాకు రెండు రోజులపాటు అంతరాయం ఏర్పడుతుందని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు మండల పరిధిలోని బండిరేవు పెద్ద నల్లబల్లి గ్రామ సమీపంలో డి ఐ పైప్ లైన్ లీకేజీ కారణంగా మంచినీటి సరఫరా నిలుపుదల చేసినట్లు వారు తెలిపారు శని ఆదివారాల్లో పైపులైనుకు మరమ్మత్తులు చేపట్టి అనంతరం నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అంతవరకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామ పంచాయతీలోని మంచినీటి ఎద్దడి లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని భగీరథ గ్రిడ్ అధికారులు సూచించారు.

## - ఒక లీకేజీని అరికట్టిన అధికారులు

శనివారం మిషన్ భగీరథ సిబ్బంది డి ఐ లీకేజీ ను ఒకచోట అరికట్టారు మరో ప్రాంతంలో లీకేజీ మరమ్మత్తులకు కాంక్రీట్ పనులకు మరో రెండు రోజులపాటు సమయం పడుతున్నట్లు అంచనా వేస్తున్నారు ఆది సోమవారాలు కూడా మరమ్మత్తులు జరపనున్నట్లు తిరిగి మంగళవారం నీటి సరఫరా పునరుద్ధరిస్తామని సిబ్బంది తెలిపారు మండల ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గర్భిణీలకు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తుంది

## - సర్పంచ్ మంద నాగరాజు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** చిన్నారులకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడీ కేంద్రం లో శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు గుడ్లు సక్రమంగా అందుతున్నాయా లేదా నాణ్యమైన గుడ్లు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. హాజరు శాతం పెంచాలని సూచించారు. గర్భిణీలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్నారని గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# నేడు గోదావరి నది హారతి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాచలం ప్రభాతవార్త :

ఆదివారం ఫిబ్రవరి 15 వ తేదీన దివ్య క్షేత్రం భద్రాద్రి గోదావరి స్నాన ఘట్టాల వద్ద గోదావరి నది హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రంలో నదిహారతి కార్యక్రమము సాయంత్రం 5:30 నిమిషాల నుండి 6:30 గంటల వరకు జరుగుతుందని, ఈ ఆదివారం మహాశివరాత్రి కలిసి రావడం ఎంతో విశేషమైనదని, ఈ మహత్కార్యంలో భద్రాచలంలోని భక్తులే కాక జిల్లా వాసులు, ఆసక్తి ఉన్నవారు అందరూ అధిక సంఖ్యలో నదిహారతి కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అనుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందాలని ఆయన కోరారు.



# ఈ రోడ్డు ఎప్పుడు వేస్తారు మహాప్రభో


## - దొడ్డి తాతారావు

చర్ల, ప్రభాతవార్త :

చర్ల బస్టాండ్ నుండి కాలేజీ వరకు ఈ రోడ్డును ఎప్పుడు వేస్తారు.. మహాప్రభో అని చర్ల బిఆర్ యస్ పార్టీ మండల తమ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు. ఈ రోడ్డు కోసం గతంలో రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలు చేయడం జరిగింది. అయిన అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కాని పట్టించుకునే నాథుడే లేడని, ఈ రోడ్డు 2025 జనవరిలో రూ.1 కోటి 10 లక్షలు మంజూరు చేశారని, పంచాయతీ ఎన్నికలకు ముందు హడవుడిగా ఎమ్మెల్యే ఆగస్టు లో శంఖుస్థాపన చేసారని, ఈ రోడ్డు మంజూరు అయి 2 వ సంవత్సరం అడుగు పెట్టిన ఈ రోడ్డు వేయించాలని ఆలోచన మర్చి పోయారని, ఈ రోడ్డు మీద అనేక గిరిజన గ్రామాల ప్రజలు ప్రయాణం చేస్తున్నారని, కాలేజీ విద్యార్థులు దేవాలయలకు వెళ్లే ప్రజలు లక్షి మ్మకాలని దేవనగరం దోసిల్లపల్లి పెద్దమిడిసిలేరు తిప్పాపురం గ్రామస్తులు ప్రయాణం చేస్తున్నారని, అనేక గోతులతో పాడై ఉండుట వలన టూ వీలర్స పై ప్రయాణం చేసేవారు పడిపోతున్నారని,



దీనికి తోడు గ్రావెల్ తోలే లారీల వలన ఉన్న రోడ్డు పాడైపోతుందని, అక్కడ ప్రజలకు రాత్రులు నిద్ర పట్టడం లేదని, ఈ బాధలు ఏంటి అని ప్రజలు గోల పెడుతున్నరని వాపోయారు. ఇప్పటికే భద్రాచలం నుండి చర్ల ప్రయాణంలో లారీల వలన గోతుల వలన దుమ్ము దూళీతో నిండి పోయిందని, అభివృద్ధి జరకపోయిన రోగాలు దగ్గు, గొంతు ఇన్ఫెక్షన్ బాగా అభివృద్ధి చెందాయని, అనేక రోడ్డు ప్రమాదాలు గత 4 రోజుల క్రితం గోతుల వలన లక్షి మ్మనగరం వద్దని, లారీ కింద పడి ఒక మహిళ మృతి చెందిందని, ఆదివారం రాత్రి శివరాత్రి సందర్భంగా గిరిజన గ్రామాల నుండి వేలమంది తేగడ చర్ల దేవాలయాలను సందర్శించడం జరుగుతుందని, ఈ గోతుల వలన లారీల వలన ప్రమాదాలు జరగవచ్చు నని, ఇకనైనా ఈ రోడ్డు వేయించి భద్రాచలం నుంచి చర్ల వరకు గోతులు పూడ్చండి లేనియెడల మరోసారి బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని తెలియజేశారు.




# అగ్ని ప్రమాద భాధితులకు చేయూత

## - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు, వంట సామాగ్రి పంపిణీ

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఎటపాక మండలం నల్లకుంట గ్రామం లోని రూప శంకర్, రాములమ్మ దంపతులకు చెందిన ఇల్లు కాలిపోయింది. కాగా విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ప్రతినిధులు సంఘటన ప్రదేశానికి చేరుకుని బాధితులను ఓదార్చారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్ చేతులమీదుగా ఆర్థిక సహాయాన్ని, వంట సామాగ్రి, నిత్యవసరాలను పంపిణీ చేశారు.

# 70 ఏళ్ల వయసులోనూ బంగారు బాట

## - రామ్మోహన్రావు దేశానికి గర్వకారణం



భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ పట్టణంలో ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు నిర్వహించిన 45వ ఇండియన్ మాస్టర్స్ మెన్ అండ్ ఉమెన్స్ నేషనల్ గేమ్స్ మీట్‌లో భద్రాచలం వాసి గాలి రామ్మోహన్రావు అసాధారణ ప్రతిభ ప్రదర్శించి రెండు మెడల్స్‌తో మెరిశారు. 70+ వయసు విభాగంలో 5000 మీటర్ల వాక్ పోటీలో సిల్వర్ మెడల్ సాధించగా, షాట్‌పుట్‌లో గోల్డ్ మెడల్ గెలుచుకొని రాష్ట్రానికి, భద్రాచలానికి గర్వకారణంగా నిలిచారు. ఈ వయస్సులోనూ శారీరక దృఢత్వం, క్రమశిక్షణతో కూడిన సాధన ద్వారా దేశస్థాయి పోటీల్లో ప్రతిభ చాటడం అరుదైన ఘనత. యువత మాత్రమే కాకుండా వృద్ధాప్యంలోనూ క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని రామ్మోహన్రావు నిరూపించారు. రోజువారీ వ్యాయామం, క్రమబద్ధమైన ఆహార అలవాట్లు, క్రీడలపై అంకితభావమే ఈ విజయానికి మూలమని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఈ విజయం భద్రాచలం ప్రాంత యువతకు ప్రేరణగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ వేదికల వరకు ఎదగవచ్చని రామ్మోహన్రావు ప్రయాణం చాటుతోంది. ప్రభుత్వ, క్రీడా శాఖల నుంచి ఇలాంటి మాస్టర్స్ అథ్లెట్లకు మరింత ప్రోత్సాహం అందితే, భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై కూడా మన ప్రతిభ వెలుగొందే అవకాశాలు మెరుగవుతాయని క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# ఆదివాసి ప్రజలకు,ఉద్యోగులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

## - ఐటిడిఏ పీఓ బి. రాహుల్

భద్రాచలం ప్రభాతవార్త :

ఆదివాసి గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న ఉద్యోగులకు మరియు గిరిజనులకు, గిరిజన కుటుంబాలకు, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ పరమ శివుని కరుణాకటాక్షాలతో ఉద్యోగులు, ఆదివాసి గిరిజన కుటుంబాలు, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ మరి ఒకసారి మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ క్యాంప్ రాజకీయాలు...

## - చైర్మన్ వైస్ చైర్మన్ క్యాంపులో ఎంపిక...

## - పోటీ పడుతున్న నలుగురు మహిళలు...









**సత్తుపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలకి శుక్రవారం ఫలితాలు వెలువటంతో పూర్తి మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ రెండు మున్సిపాలిటీల్లో సాధించటంతో ఇక రెండో ఘట్టమైన చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు ప్రారంభించింది . సత్తుపల్లి మున్సిపాలిటీని జనరల్ మహిళకు రిజర్వ్ చేయగా, కల్లూరు మున్సిపాలిటీ ఎస్టీ జనరల్ కు రిజర్వ్ అయింది. సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డులకు గాను 17 వార్డులు కాంగ్రెస్ కైవసం తీసుకోగా, కల్లూరు లో 20 వార్డులకు గాను 13 వార్డులు కాంగ్రెస్ కైవాసం చేసుకోవడంతో రెండు మున్సిపాలిటీల్లో పూర్తిస్థాయి మెజార్టీ కాంగ్రెస్ సంపాదించింది.

## - హైదరాబాద్‌కు తరలిన కౌన్సిలర్లు....

మున్సిపల్ ఎన్నికలు ఫలితాలు వేలువడ్డ శుక్రవారం సాయంత్రం నుంచి కాంగ్రెస్ అధిష్టానం పిలుపుమేరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ఎన్నికల ఇన్చార్జి చల్లగుండ్ల నరసింహారావు లా ఆధ్వర్యంలో రాజధాని హైదరాబాద్ కు ప్రత్యేక బస్సులో తరలి వెళ్లారు. శనివారం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి లను, డాక్టర్ దయానందు, చల్లగుండ్ల నరసింహారావు ఆధ్వర్యంలో కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిచిన ఎండి రెహనా బేగం కమల్ భాష, తోట సుజలా రాణిలు కలవడం జరిగింది. మున్సిపాలిటీలోని గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లు 17 మంది ఈ క్యాంపులో ఉన్నారు.

## - చైర్మన్ గిరిలో మహిళలు...

ఈనెల 16వ తారీఖున జరగనున్న మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం నలుగురు మహిళలు ఆశిస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇందులో మూడో వార్డు నుంచి తొలిసారిగా గెలిచిన బొంతు సుమలత, చైర్మన్ గిరి కోసం ఆశిస్తున్నట్లు వారి వర్గీయుల ద్వారా తెలిసింది. అలాగే ఆరో వార్డు నుంచి నాలుగోసారి కౌన్సిలర్ గా గెలిచిన తోట సుజల రాణి, చైర్మన్ పీఠం కోసం ఆశిస్తున్నట్లు తెలిసింది. ఈమె గతంలో రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా, ఒకసారి మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గా, పదవి కొనసాగించారు,. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో వరుసగా తోట సుజలా రాణి నాలుగో సారి ఎన్నికల్లో గెలుపొందారు. ఈ మేకు మున్సిపాలిటీలో పరిపాలన విధానంలో అనుభవం ఉన్న మహిళగా పేరు ఉంది. స్థానిక ఎమ్మెల్యే దంపతులు తో సన్నిహితంగా ఉంటూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికెమంత్రితుమ్మలనాగేశ్వరరావుకు అనుచరులుగా తోట సుజలా రాణి ఉన్నారు. చైర్మన్ పీఠం కోసం గట్టి ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే 22వ వార్డు నుండి గెలుపొందిన మహమ్మద్ రెహనా బేగం కమల్ భాష, రెండోసారి కౌన్సిలర్గా గెలుపొందారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయదయానంద్, కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటున్నారు. వీరు కూడా చైర్మన్ పీఠం రైస్ లో ఉన్నారు . అలాగే పదో వార్డ్ నుంచి గెలుపొందిన మట్ట దేవ జ్యోతి తొలిసారి కౌన్సిలర్ గా గెలిచిన రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్, విద్యావేత్తగా ఉన్నారు. ఈమె కూడా చైర్మన్ గిరి రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. చైర్మన్ గిరి, వైస్ చైర్మన్ గిరి పదవులు క్యాంప్ లోనే నిర్ధారించుకొని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా ఎన్నిక జరిగే అవకాశం ఉందా నీ ప్రచారం జరుగుతుంది.

# కాశ్మీరు క్షేత్ర శివాలయం పరిశీలించిన ఏసిపి వసుంధర




**కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సీఐ ముత్తి లింగయ్య, ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో నీలాద్రి సన్నిధిలో పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలవకుండా పటిష్ట చర్యలను చేపట్టారు. నీలాద్రి ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గాలను, పార్కింగ్, బైక్ పార్కింగ్, ఇతర వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పోలీసుల ఆధీనంలోకి తీసుకున్నారు. వాటిని ఏసిపి వసుంధర యాదవ్ శనివారం పరిశీలించి పోలీసు అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. జాతరలో ఆకతాయి అల్లరి మూకలతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అసభ్యంగా ప్రవర్తిస్తూ అవాంఛనీయ ఘటనలను పాల్పడే వారిపై పోలీసు నిఘా ఉంచి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసు శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# అడువులే జీవ వైవిధ్యానికి మూలం: పిసిసిఎఫ్ సువర్ణ

## - విఎస్ఎస్ కమిటీకి రూ.21,20,573 చెక్కు అందజేత




**అన్నపురెడ్డిపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ అధికారిణి(పిసిసిఎఫ్)డాక్టర్ సి సువర్ణ.వన సంరక్షణ సమితి కమిటీ సభ్యులకు 21 లక్షలు 20 వేలు 5 వందల 73 రూపాయలు చెక్కును అందజేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం అన్నపురెడ్డిపల్లిలోని బాంబు ప్లాంటేషన్ పై అటవీ శాఖకు వచ్చిన ఆదాయం 42 లక్షలు 41 వేలు 146 రూపాయల్లో వన సంరక్షణ సమితికి చెందాల్సిన 50 శాతం వాటా నగదు చెక్కును విఎస్ఎస్ సభ్యులుకు శనివారం ఇచ్చారు. అడువుల సంరక్షణతోనే పర్యావరణ సమతుల్యత మెరుగుపడుతుందని.అడువులే జీవ వైవిధ్యానికి మూలమని.అటవీ ప్రాముఖ్యతను పిసిసిఎఫ్ డాక్టర్ సి సువర్ణ విశ్లేషించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్(భద్రాద్రి కొత్తగూడెం జోన్) అధికారి డాక్టర్ భీమా నాయక్,కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఆర్ అండ్ డి సర్కిల్ హైదరాబాద్)అధికారి కృష్ణ,భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్ఓ క్రిష్టా గౌడ్, ఖమ్మం డిఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్ సింగ్,మహబూబాబాద్ డిఎఫ్ఓ బత్తుల విశాల్, వరంగల్ డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, ఎఫ్డిఓ కోటేశ్వరరావు, కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ఎఫ్ఆర్ఓ చాట్ల ఎల్లయ్య,ఎఫ్ఎస్ఓ ఎస్ఎల్ అమరేందర్ సింగ్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తాటి ఆదినారాయణ,సిబ్బంది,విఎస్ఎస్ సభ్యులు ఉన్నారు.

# జమలాపురం ఆలయంలో తాత్కాలిక ఉద్యోగి చేతివాటం

## - కేసు నమోదు విధుల నుండి తొలగింపు

**ఎర్రుపాలెం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని జమలాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలిక ఉద్యోగి చేతివాటాన్ని ప్రదర్శించాడు. స్వామివారి ఆలయంలో చోరీ చేస్తున్న దృశ్యాలను సిసి కెమెరాలు ద్వారా గుర్తించిన సిబ్బంది కొత్తూరు జగన్మోహన్రావు దృష్టికి తీసుకు వెళ్ళగా, అధికారుల ఆదేశాలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మేరకు ఆలయంలో తాత్కాలిక ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న బాణావ త్ విజయ్ పై ఎరుపాలెం ఎస్సై రమేష్ శనివారం కేసు నమోదు చేశారు. సదరు వ్యక్తి గతంలో కూడా ఆలయంలో ఇటువంటి చర్యలకు పాల్పడినట్లు ఈవో పేర్కొనడం గమనార్హం. సదరు తాత్కాలిక ఉద్యోగిని తక్షణమే విధుల నుండి తొలగించినట్లు తెలిపారు.

# గిరిజన యువతులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

## - 15వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం

**పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:**

భద్రాద్రి జిల్లాకు చెందిన గిరిజన యువతుల (మహిళల) నైపుణ్యాభివృద్ధికి అవకాశం కల్పిస్తూ..జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు.మూడు నెలల కాలం పాటు సాగే ఈ శిక్షణకు సంబంధించిన బ్యాచ్ ప్రారంభానికి ఫిబ్రవరి 15,2026 చివరి తేదీగా నిర్ణయించారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారు.అర్హతలు,ఎంపిక విధానం:ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తుదారులు తెల్ల రేషన్ కార్డు,జాతి ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు కలిగి ఉండాలి.ఈ ప్రత్యేక కార్యక్రమం గిరిజన యువతులకు మాత్రమే వర్తిస్తుంది.శిక్షణ సదుపాయాలు:శిక్షణ పూర్తిగా ఉచితం.దీనితో పాటుగా శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి (హాస్టల్),ఉచిత భోజన సౌకర్యం,ఉచిత నోట్ బుక్స్ (స్టడీ మెటీరియల్) కూడా అందజేస్తారు.ఈ సౌకర్యాలతో గిరిజన యువతులు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా నేర్చుకోవడంపై దృష్టి పెట్టే అవకాశం ఉంటుంది.ఈ అవకాశాన్ని గిరిజన యువతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.మరిన్ని వివరాలకు 8985634419 నంబర్ను సంప్రదించవచ్చు.

# నిలిచిపోయిన రహదారికి మళ్లీ మోక్షం

## - మరమ్మతులు చేపట్టిన నూతన పాలకవర్గం

## - ప్రజల సహకారంతోనే పనిచేస్తాం

**ఆళ్లపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో రామంజిగూడెం గ్రామపంచాయతీలో వలసల గ్రామం నుండి నర్సాపురం తండా వరకు ఉన్నటువంటి రహదారి అధ్వానంగా ఉండటంతో నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ శేఖర్ ఉప సర్పంచ్ నూతన పాలకవర్గం మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య ఆధ్వర్యంలో రాహదారి మార్గాన్ని మళ్లీ పునరావృతం చేయడానికి మరమ్మత్తులు శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి కాలం నుండి ఉన్నటువంటి రహదారిలో గుండాల పసర మేడారం వెళ్లడానికి ఈ రహదారి మార్గానే ప్రజలు వెళ్లేవారని ఇదే రహదారిలో ఆర్టీసీ బస్సు కూడా నడిచిన ఘనత ఉండేదని కొన్ని సంవత్సరాలుగా ఈ రహదారి మరమ్మత్తులు చెయకపోవడంతో రహదారి పూర్తిగా అద్వానంగా కుంటుబడిందని ప్రజలు ఈ రహదారిని పూర్తిగా మర్చిపోయో పరిస్థితి ఏర్పడంతో అనంతోగు మామ కన్ను రహదారి మీదుగా వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడదని అలాంటి రహదారిని మళ్లీ పునరావృతం చేయడానికి నూతన పాలకవర్గం ప్రజల సహకారంతో మట్టి రహదారి మరమ్మత్తులు ఏర్పాట్లు చేస్తున్నామని ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన రహదారి మళ్లీ ప్రజలకు ఉపయోగపడేలా ప్రజలందరూ ఈ రహదారి మార్గాన వెళ్లే విధంగా మరమ్మత్తులు చేపడుతున్నామని వారన్నారు. మామ కన్ను ఇల్లందు గుండాల పసర మేడారం వరంగల్ వివిధ పట్టణ ప్రాంతాలకు వెళ్ళటానికి ఉపయోగపడే రహదారికి బీటి రోడ్డు మరమ్మత్తులు కూడా అయ్యేటట్టు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి పనులు చేసే విధంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. మళ్లీ ఈ రహదారి పునరావతం అవుతుందని దీని వలన ప్రజలు ఎంతో హర్షణీయం వ్యక్తం చేస్తున్నారని వారన్నారు. మేము ప్రజల కోసం పనిచేస్తామని ప్రజలు చెప్పిన పనులే మేము ప్రత్యేకమైన శ్రద్ధ వహించి తీసుకుంటామని సొంత నిర్ణయాలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోమని మమ్మల్ని గెలిపించిన ప్రజలందరూ మాకు సహకరించాలని గ్రామపంచాయతీలో గ్రామాలలో ఉన్న సమస్యలు అభివృద్ధి పనులు పై ప్రజలే తెలియజేయాలని ప్రజలకు ఉపయోగపడే పనులు మేము తప్పకుండా అధికారులు దృష్టికి తీసుకువెళ్లి మరమత్తులు అభివృద్ధి పనులు చేపడతామని వారన్నారు.



# కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ ఫలితాలలో వివేకవర్ధని విజయభేరి

**లక్ష్మీ     మ్రదేవిపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ శుక్రవారం ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో వివేకవర్ధని డిగ్రీ, పి.జి కళాశాల విద్యార్శినీ విద్యార్థులు యూనివర్శిటీ స్థాయి ర్యాంకులతో విజయదుంధుభి మోగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సి.ఇ.ఒ. చైతన్య కృష్ణ గారి చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ మొమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్ సతీష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మల్లేష్, కళాశాల డీన్ పి. సాయి కృష్ణ, అధ్యాపక బృందం మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని



విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# సింగరేణి వైద్యం గొప్పలు ప్రచారానికే పరిమితం...

## - సింగరేణి డాకర్ల నిరక్ష్యం ఖరీదు... యువకుడు నవీన్ ప్రాణం బలి..



**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కొత్తగూడెం సింగరేణి ప్రదార ఆసుపత్రి డాక్టర్ల నిరక్ష్యం కారణంగా సింగరేణి ఉద్యోగి కుమారుడి ప్రాణం బలి అయింది. సింగరేణి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామని ఎమర్జెన్సీ కేసులను సైతం హైదరాబాదులోని పెద్ద ఆసుపత్రుల్లో ఆధునిక చికిత్సలు అందిస్తున్నట్లు యాజమాన్యం ప్రచారం చేయడం తప్ప కార్య రూపంలో శూన్యంగా కనిపిస్తుంది. కొత్తగూడెం 5 షాఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగి బాల నాగేశ్వరరావు కుమారుడు నవీన్ (29) స్థానిక వైద్యుల నిరక్ష్యం కారణంగా శనివారం మరణించాడని ఆరోపణలు వస్తున్నాయి. మూడేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నవీన్ ను తల్లిదండ్రులు కంటికి రెప్పలా చూసుకుంటూ తనయుణ్ణి కాపాడుకునేందుకు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. సింగరేణి అందిస్తున్న వైద్యంపై భరోసాతో డాక్టర్ల ప్రతి సూచనలు పాటిస్తూ వస్తున్న ఆ కుటుంబానికి వైద్యుల నిలువెత్తు నిరక్ష్యం షరాఘాతంగా మారింది. నవీన్ ప్రాణాలు కోల్పోవడంతో తీవ్ర కడుపుకోతకు గురైన ఆ కుటుంబంతో పాటు ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సింగరేణి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. నవీన్ ఆరోగ్యం చేనుంచటంతో ఇక్కడి ప్రధాని ఆసుపత్రి నుంచి హైదరాబాద్ లో చికిత్స కోసం రిఫర్ చేశారు. ఆస్పత్రికి చెందిన అంబులెన్స్ లో తరలిస్తున్న క్రమంలో ఖమ్మం సమీపంలోని పల్లిపాడు వద్ద ఊపిరి ఆడక అంబులెన్స్ లోనే నవీన్ చాలా విషాదంగా మృతి చెందాడు. అత్యవసర పరిస్థితి ఉందని వైద్యులకు తెలిసినప్పటికీ ఆక్సిజన్ ఆపరేటర్స్ ఏర్పాటు చేయలేకపోయారు. దానికి తోడు అంబులెన్స్ లో ఏసీ కూడా పని చేయడం లేదని విమర్శలు. అసలే తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న నవీన్ వెంట కనీసం ఒక వైద్య చికిత్సలో తర్ఫీదు ఉన్న ఎస్కార్ట్ ను పంపించాల్సి ఉంది. బీటెక్ చదువుకున్న నవీన్ కు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నట్లు తెలుస్తోంది. దానికి తోడు బోన్ క్యాన్సర్ కూడా సంక్రమించినట్లు తెలిసింది. ఇతనికి కీమో చికిత్సలు కూడా పూర్తిస్థాయిలో అందాయి. ఎంతో కొంత కోరుకుంటున్నా దశలో హైదరాబాద్ వైద్యుల సూచన మేరకు హ్యూమానిటీ ఇంజక్షన్లు ఇవ్వాల్సిందిగా సింగరేణి వైద్యులకు సూచనలు చేసారని అయినప్పటికీ నిరక్ష్యం చేశారని సచేమీరా ఆ ఇంజక్షన్లు చేయమని వైద్యులు తిరస్కరించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. స్థానిక వైద్యులు ఇవేమీ పట్టించుకోకుండా ఘోరమైన నిరక్ష్యాన్ని ప్రదర్శించారని అందుకే యువకుడు నవీన్ ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, కేంద్ర కౌన్సిల్ సభ్యులు హుమాయూన్, రాము, రాజేశ్వరరావు, నరేష్, మురళి, రవీందర్, శ్యామ్, పల్నాటి ప్రశాంత్, నాగయ్య, నితిన్, క్రిస్టఫర్, ఎర్రగాని కృష్ణ, ఓం, వాసు, మడిపల్లి శ్రీనివాస్ తాతిదారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు.. నిరుపేదల జీవనాధారం

## - పనులు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్న కూలీలు

## - ఇంచార్జ్ ఎంపీడీవో తాళ్లూరి రవి





**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు నిరుపేద కుటుంబాలకు జీవనాధారం అని ఇన్చార్జి ఎంపీడీవో తాళ్లూరి రవి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కుటుంబ పోషణ కోసం రోజువారీ కూలీ పనులకు వెళ్లే పేదలకు చేసేందుకు పనులు దొరకకపోతే చాలా ఇబ్బందులు పడతారని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ కూలీ పనులు కూడా అంతంతమాత్రంగా ఉండటంతో నిరుపేద కుటుంబాల జీవనంపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మండలంలో ఉపాధి హామీ పనులను పకడ్బందీ ప్రణాళికతో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం మండల ఉద్యోగులతో పాటు, క్షేత్రస్థాయిలో ఉండే ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధి పనుల నిబంధనల గురించి వివరించినట్లు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు ఆయా గ్రామాల్లో కూలీలకు పనుల గురించి వివరించడంతో పాటు కచ్చితంగా వారికి పనులు కల్పించేందుకు ఎప్పటికప్పుడు వారికి సమాచారం చేరవేస్తూ తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకం ఉద్యోగులు కూలీల హాజరు శాతం పెంచే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలోని మొత్తం 24 గ్రామ పంచాయతీల్లో జనవరి 10వ తేదీ నుంచి ఉపాధి పనులు ప్రారంభమయ్యాయని, మొదట్లో మండలం మొత్తం మీద 600 మంది కూలీలు మాత్రమే హాజరు కాగా ఇప్పుడు ఆ సంఖ్య 1100 వరకు పెరిగిందని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు విధిగా క్షేత్రస్థాయిలో కూలీలకు పనులు కల్పించడంతోపాటు, వేతనాలు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కూలీలకు సంబంధించిన వేతనాలు సైతం వారి ఆధార్ ఆధారిత బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో 20 రకాల పనులు ఉంటాయని వీటి గురించి కూలీలకు వివరించాలని తెలిపారు. పడమట నరసాపురం, కాకర్ల, గుండెపుడి, మాచినేనిపేట, మాచినేని పేట తండా గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం ఎక్కువ సంఖ్యలో కూలీలు ఉపాధి పనులకు హాజరవుతున్నారని, చెరువులు, చెక్ డ్యాముల వద్ద పూడికతీత, నర్సరీల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు తెలిపారు. ఉపాధి పనుల కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు కృషి చేస్తున్నామని, పేదల కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ మండల అధ్యక్షునిగా వేపూరి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:** ఫాస్టర్స్ ఫెలోషిప్ మండల నూతన కమిటీ అధ్యక్షునిగా మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన పాస్టర్ వేపూరి నతానియేల్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని పాస్టర్ మహేష్ విక్టరీ హోలీ ఫెయిత్ మందిరంలో శనివారం జరిగిన మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో ఎన్నిక జరిగింది. గత కమిటీ పదవీ కాలం ముగియడంతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జూలూరుపాడు మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షునిగా పాస్టర్ వేపూరి నతానియేల్ రాజు, వైస్ ప్రెసిడెంట్ గా పాస్టర్ ఇస్సాక్, సెక్రటరీ గా పాస్టర్ శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీగా పాస్టర్ మహేష్, కోశాధికారిగా పాస్టర్ కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా పాస్టర్ మనోజ్ కుమార్, పాస్టర్ సమూయేల్ రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పాస్టర్ నతానియేల్ రాజ్ మాట్లాడుతూ మండల సేవకులకు ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలు, ఫలాలు అందేలా సహకారం అందిస్తామని, క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కమిటీ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.




# న్యాయవాదిని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..

## - న్యాయవాది హత్య పట్ల ఖండన

## - తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి

## - జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**



హైదరాబాద్ అత్తాపూర్ లో న్యాయవాది మహమ్మద్ ఖదీర్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం లేకపోవడం మూలంగా న్యాయవాదులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంకా ఎంతమంది న్యాయవాదులపై దాడులు జరిగి, ఎంతమంది న్యాయవాదులు చనిపోయిన తర్వాత న్యాయవాదుల రక్షణ చట్టాన్ని చేస్తారని ప్రశ్నించారు??... 15రోజుల వ్యవధిలో రాష్ట్రంలో ఇద్దరు న్యాయవాదులు హత్యకు గురికావడం హేయమన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యంపై జరిగిన దాడులుగా అభివర్ణించారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని, హోమ్ శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాంతి భద్రతల విషయంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# పొదుపు పథకాలపై అవగాహన కల్పించండి

## - తపాలా శాఖ ఎస్పీ వీరభద్ర స్వామి



**చంద్రుగొండ ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన పొదుపు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలా శాఖ సూపరి టెండెంట్ వీరభద్ర స్వామి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లను ఆదేశించారు చంద్రుగొండ ఉప తపాలా శాఖ కార్యాలయంలో శనివారం జరిగిన బ్రాంచి పోస్ట్ మాస్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు పొదుపు పథకాల పై ప్రజలకు వివరించి ప్రతి ఇంటికి ఒక పొదుపు ఖాతా తెరిచేలా చూడాలన్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలా శాఖ ఎన్నో మార్పుల సాధించిందన్నారు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకుల కంటే తపాలా శాఖ ప్రజలకు అనేక రకాలైన సేవలందిస్తుందన్నారు బ్యాంకులు లేని గ్రామీణ ప్రాంతాల్లో తపాలా కార్యాలయాలే ప్రజలకు అనేక రకాలైన సేవా అందిస్తుందన్నారు గ్రామీణ తపాలా బీమా పథకాలు తపాల బీమా పథకాలు గురించి ప్రజలకు వివరించి వాటిలో భాగస్వాములుగా చేయాలన్నారు ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంట్లో ఈ ఖాతా ప్రారంభించాలన్నారు రికరింగ్ డిపాజిట్లు సేవింగ్ ఖాతాలు భీమా పథకాలు గురించి తెలియజేయాలి పొదుపు పథకాల గురించి ప్రతి పంచాయతీలో సర్పంచ్ తో మాట్లాడి పంచాయతీలో ఖాతాలు ప్రారంభించేలా చూడాలన్నారు పొదుపు పథకాల గురించి పుస్తకాన్ని జిల్లాల్లోని అన్ని పంచాయతీల సర్పంచ్లకు పంపించామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఇన్చార్జి అసిస్టెంట్ పోస్టల్ సూపర్డెంట్ మల్లికార్జున మెయిలోర్సిల్ సత్యనారాయణ రాంప్రసాద్ ఉప తపాల అధికారి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలి : సీఐ మురళి**



**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నేటి నుండి ప్రారంభమయ్యే మూడు రోజుల మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీసు అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మురళి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున, క్యూలైన్లు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని తెలిపారు. భక్తుల రద్దీ కారణంగా వాహనాల పార్కింగ్ విషయంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవికాలం దృష్ట్యా జాతరకు వచ్చే భక్తులకు తగిన తాగునీటి సదుపాయం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల కోసం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎండోమెంట్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుని జాతరను విజయవంతంగా నిర్వహించాలని సీఐ మురళి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అశోక్, హరిత కృష్ణ ప్రసాద్, ఎండోమెంట్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన మృత్యుంజయ స్వామి ఆలయం

**- నేటి కల్యాణానికి హాజరుకానున్న డిప్యూటీ సీఎం**

**- ఐదు రోజులపాటు సాగనున్న తిరునాళ్ళు**

**- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించిన అధికారులు**

మధిర ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మధిర లో వేంచేసి ఉన్న మహిమాన్విత శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం అర్ధరాత్రి ఒంటిగంట దాటిన తర్వాత లింగోద్భవ కాలం నుండి స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకాలు అభిషేకాలు పూజలు నిర్వహించనున్నారు. ఆలయానికి ఉన్న ప్రత్యేక గుర్తింపు స్వామివారి మహిమాన్వితత నేపథ్యంలో కృపా కరుణాకటాక్షాలను పొందేందుకు నియోజకవర్గంలో పాటు సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై కాశీ పవిత్రతను స్ఫురించే రీతిలో వైరా నదిలో స్నానమాచరించి స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుంది. ఇదే క్రమంలో పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి రెండు రోజులపాటు బసచేయడం ఇక్కడ ప్రత్యేకత. భక్తుల కు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారుల పర్యవేక్షణలో ఆలయ ఈవో జగన్మోహన్రావు నేతృత్వంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. మధిర మున్సిపల్ కమిషనర్ పరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో పట్టణంలో పారిశుద్ధ్య చర్యలను చేపట్టారు. వైరా ఏసిపి సాదుల సారంగపాణి నేతృత్వంలో మధిర పట్టణ రూరల్ సర్కిల్ సిఐలు దోమల రమేష్ డి మధులు పోలీస్ శాఖ సిబ్బంది ప్రత్యేక బందోబస్తును పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేస్తున్నారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణతో ఎటువంటి అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక చలువ పందిళ్ళను ఏర్పాటు చేసి స్వామివారి జాతర జరిగే ఐదు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**- ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు ఇవే**

శనివారం అర్ధరాత్రి ఒంటిగంటకు లింగోద్భవ సమయంలో శ్రీ మృత్యుంజయ స్వామి వారికి మహా రుద్రాభిషేకాన్ని నిర్వహించనున్నారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమ పూజలు సామూహిక రుద్రాభిషేకములు ఆదివారం ఆలయంలో నిర్వహించనుండగా, ఈనెల 18 బుధవారం వరకు ప్రత్యేక అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. ఆదివారం రాత్రి 10 గంటలకు శ్రీ మృత్యుంజయ స్వామి వారి కళ్యాణం ప్రారంభం జరుగుతుందని రాత్రి 12 గంటలకు తలంబ్రాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు ఆర్. సత్యనారాయణ శర్మ తెలిపారు. సోమవారం సాయంత్రం నంది వాహనంపై ప్రత్యేకంగా అలంకరించి న నంది వాహనంపై స్వామి అమ్మవార్లను రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 18న ఉదయం 10 గంటలకు పూర్ణాహుతితో మహాశివరాత్రి వేడుకలు ముగుస్తాయని తెలిపారు.

**- నేడు ఆలయానికి డిప్యూటీ సీఎం దంపతులు**

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు ఆదివారం మహా శివరాత్రి ప్రత్యేక పూజలలో, స్వామి వారి కల్యాణ వేడుకలలో పాల్గొననున్నారు.

## సిపిఐకే దక్కిన కొత్తగూడెం మేయర్

**- సీఎం చర్చలతో వీడిన ఉత్కం**

**- సిపిఐకి మేయర్, కాంగ్రెస్కు డిప్యూటీ మేయర్ పదవి**

**- నేడు అభ్యర్థుల పేర్లు అధికారికంగా ప్రకటన**

**- రేపు కొలువు తీరానున్న పాలకవర్గం**



కొత్తగూడెం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ తొలి మేయర్ పీఠాన్ని ఎవరు దక్కించుకుంటారనే విషయం ఉత్కంఠ భరితంగా మారినా కానీ ఎట్టకేలకు తెరపడింది. సీఎం రేవంత్ రెడ్డితో సిపిఐ నేత పల్లా వెంకటరెడ్డి జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దింతో కొత్తగూడెం కార్పొరేషన్ కొత్త పాలకవర్గం సోమవారం కొలువు తీరనుంది. ఈ ఒప్పందంలో భాగంగా మేయర్ పదవిని సిపిఐ కి, డిప్యూటీ మేయర్ పదవిని కాంగ్రెస్కు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే రెండు పార్టీల నుండి మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే కొత్తగూడెం కార్పొరేషన్ స్థానాన్ని దక్కించుకోవాలని ఉద్దేశంతో సిపిఐ, కాంగ్రెస్ లు ఒంటరిగానే పోటీ చేసినా కానీ రెండు పార్టీలకు సమాన స్థానాలు రావడంతో.. అదేవిధంగా సిపిఐ కి టిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇవ్వనున్నట్లు కేటీఆర్ ప్రకటించడంతో ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డి సిపిఐ నేతలతో చర్చ జరిపి ఈ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ చేతిలో నుండి కొత్తగూడెం జారిపోకుండా ఉండేందుకు ఆలోచించి శాసనసభ ఎన్నికల్లో కలిసి పనిచేసి సాధించిన విజయాలను దృష్టిలో పెట్టుకొని ఈ రెండు పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ టిఆర్ఎస్ తో జతకట్టి సిపిఐ ఒంటరిగా కొత్తగూడెం పీఠాన్ని కైవసం చేసుకుంటుందో అని ఆలోచించి సీఎం రేవంత్ రెడ్డి చర్చలకు పిలిచి ఎట్టకేలకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది దీంతో హాట్ టాపిక్ గా మారిన కొత్తగూడెం సిపిఐ కి అని నిర్ధారణ జరిగింది.




## వారంబందీ నీటి విడుదలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

**- పంటకాలం పూర్తయ్యే వరకు సాగర్ నీటిని నిరంతరం విడుదల చేయాలని రైతుల డిమాండ్**

**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండలంలో వారంబందీ విధానం



ద్వారా వారానికి ఒక్కసారే నీటిని విడుదల చేయడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటలు కీలక దశలో ఉండగా తగినంత నీరు అందక తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొంది. రైతులు చెబుతున్న ప్రకారం, ప్రస్తుతం పొలాల్లో నీటి కొరత స్పష్టంగా కనిపిస్తోంది. వరి మొక్కలు పసుపు వర్ణంలోకి మారుతూ వాడిపోతుండగా, మొక్కజొన్న పంట పెరుగుదల ఆగిపోయిందని తెలిపారు. పంట చేతికి అందే సమయంలో నీటి సరఫరా లోపించడం వల్ల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటకాలం పూర్తయ్యే వరకు సాగర్ నీటిని నిరంతరం విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వారంబందీ విధానాన్ని పునర్విచారించి, కనీసం ఈ సీజన్ ముగిసే వరకు తరచూ నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఎండిపోతున్న పంట పొలాల వద్ద రైతులు నిరసన చేపట్టి తమ సమస్యలను వెల్లడించారు ఆయకట్టు చివరిదాకా నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను కోరారు. సాగునీటి శాఖ అధికారులు వెంటనే స్పందించి నీటి విడుదల పెంచాలని విజ్ఞప్తి చేశారు.

## భరత్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు**

మధిర ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :



మధిర పట్టణంలో ఉన్న భరత్ ఈ టెక్నో స్కూల్ 36వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వర్తక సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి విద్యాలత దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . వార్షికోత్సవంతో పాటు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని కూడా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శీలం వెంకటరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి వారి ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేశారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో మంచి గుర్తింపు పొందాలని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, ఐఐటీ డీన్ కటికల రవీందర్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమ, ప్రైమరీ స్కూల్ ఇన్ ఛార్జ్ స్రవంతి ఇతర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# అట్టహాసంగా వికాస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**





వికాస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సీక్వెల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తాతా మధుసుధన్ "వికాస్" విద్యాసంస్థ కరస్పాండెంట్ లావణ్య , ప్రత్యేక ఆహ్వానితులుగా కవి ఫెమా ప్రెసిడెంట్ యం. శ్రీనివాస రావు టిఆర్ఎస్ఎంఎ ప్రెసిడెంట్ జి. కాంతారావు, 54వ డివిజన్ కార్పొరేటర్ యం .మంజుల విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసుధన్ మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. ఫెమా ప్రెసిడెంట్ యం. శ్రీనివాస రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు బోధించే పద్ధతులలో పాఠం నేర్పిస్తే జీవితకాలం గుర్తుంటుందని సూచించారు. ప్రధానంగా సైన్స్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఈ పద్ధతిని అవలంబించి విద్యార్థులకు చదువునేర్పిస్తే శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి చూపుతారని తెలిపారు. టిఆర్ఎస్ఎంఎ ప్రెసిడెంట్ జి. కాంతారావు మాట్లాడుతూ.. చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వికాస్ స్కూల్ ఇటువంటి కృషి జరపడం అభినందనీయమన్నారు. "వికాస్ " విద్యాసంస్థల కరస్పాండెంట్ లావణ్య మాట్లాడుతూ చదువు అంటే పుస్తకాలు, అక్షరాలు మాత్రమే కాదని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలవంటి ఇతర విజ్ఞానదాయక కార్యక్రమాలలో విద్యార్థులకు భాగస్వామ్యం కల్పిస్తే మరింత ఉన్నతంగా రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు మార్కులు చూసి ఇతర విద్యార్థులతో పోల్చకుండా ఉండటం, పిల్లలపై భారం పెంచడం వంటివి చేయరాదని అన్నారు. మార్కులనేవి ప్రతిభ కొలమానం కావన్నారు. చిన్నతనంనుండే పిల్లలు వే టిపట్ల ఆసక్తి చూపుతారో వాటిని ప్రోత్సహిస్తూనే సన్మార్గంలో నడుచుకునే విధంగా తల్లిదండ్రులు తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వికాస్ విద్యాసంస్థలలో అన్ని కార్యక్రమాలను ప్రోత్సహిస్తుండటం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు సంస్కృతి కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు.

# విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్

- ఘనంగా శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**




రుద్రమకోట రోడ్డు లోని శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా పాఠశాలలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు , మంత్రి తుమ్మల తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగళ్ళ దీపక్ చౌదరి హాజరయ్యారు. ఈ వార్షికోత్సవం విలువైన కృషి అంకితభావానికి మాత్రమే కాకుండా మన విజయాలను ప్రతిబింబించే వేడుకగా కూడా పనిచేస్తుందని, మొట్టమొదటిగా విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది శ్రేష్టతకు వారి అచెంచలమైన నిబద్ధతకు అతిథులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాఠశాలల చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ.. మధ్యతరగతి వర్గానికి అనుగుణంగా, ప్రపంచస్థాయి ఉన్నత ప్రమాణాలతో ఒక విజనరీ స్కూలుని ఖమ్మంలో ఏర్పాటు చేద్దామని సంకల్పంతో ఈ విద్యాసంస్థని ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. ఉపాధ్యాయులు సిబ్బందికి విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా రూపొందించడంలో వారి అంకితభావం అభినందనీయం అని, తెర వెనుక వారి కృషి వారి మార్గదర్శకం మద్దతు కారణంగానే విద్యార్థులు గొప్పస్థాయికి చేరుతారని, ఉపాధ్యాయులని కొనియాడారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు సెల్ఫోన్ కాకుండా పుస్తకాల అలవాటు పెంచుకోవాలని పుస్తకం అనేది వీసా లేకుండా విశ్వ దర్శనం చేయిస్తున్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ తమ విద్యా సంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆరు ఫీచర్ పాత్ వేస్ పాటు, సెమినార్స్, మెరిక్స్ లెర్నింగ్ అప్రోచ్ వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా . రాయితేజ్ , ఏ.జీ.ఎం, డి. జీ. యం.లు ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, డీన్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లీ దండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఏదులాపురం చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి

- అధిక సీట్లు.. ఎక్కువ ఓట్లు కలిగి ఉన్నవి మాదిగలవే

- విలేకరుల సమావేశంలో ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి కనకం జనార్ధన్ మాదిగ డిమాండ్

**ఖమ్మం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**




ఏదులాపురం చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వు చేయబడిందని, ఏదులాపురం మున్సిపల్ ఎన్నికలలో ఎస్సీ మాదిగలు నాలుగు సీట్లు గెలుచుకున్నారని, ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులు గెలుపొందారని అధిక స్థానాలు దక్కించుకున్న మాదిగలకు చైర్మన్ పదవి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి, ఖమ్మం రూరల్ మండల ఇన్చార్జి కనకం జనార్ధన్ మాదిగ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏదులాపురం మున్సిపాలిటీలోనూ, పాలేరు నియోజకవర్గంలోనూ జిల్లా లోను అటు రాష్ట్రంలోనూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటు బ్యాంకింగ్ జనాభా అత్యధికంగా ఉందని, రిజర్వేషన్ల ప్రాతిపదికన తమ సామాజిక వర్గానికి ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉందని, కానీ జరుగుతున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఆందోళనకరంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఎక్కువ స్థానాలు మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు గెలుపొందారని అటువంటి వారికి కాదని మరొకరికి కట్ట పెట్టాలనే ప్రయత్నాలు మంచిది కాదని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మాదిగ సామాజిక వర్గం అక్కున చేర్చుకొని అండదండగా నిల్చారని, ఏ ఎన్నిక వచ్చిన, పార్టీకి ఎంత కష్టం వచ్చినా దశాబ్దాల తరబడి వెన్నంటే నిలిచారని అటువంటివారిని కాదని మరొక సామాజిక వర్గానికి ఇవ్వాలనే ప్రయత్నాలు మంచి పరిణామం కాదని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని న్యాయబద్ధంగా మాదిగలకు దక్కే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల లోను, ఓటు బ్యాంకింగ్ లోను, జనాభా లోను మున్సిపల్ ఎన్నికల్లో అధిక స్థానాలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులే విజయం సాధించారని అటువంటి వారికే చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ ఉపకులం డక్కల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు మాట్లాడుతూ.. ఏదులాపురం మున్సిపాలిటీ అదేవిధంగా పాలేరు నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రిజర్వేషన్ల ప్రాతిపదికన మాదిగలకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దయతో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు.




# ఆరోగ్యవంతమైన యువతే బలమైన సమాజం

- జిల్లా యువజన క్రీడల శాఖాధికారి సునీల్ రెడ్డి

- పిల్లల్ని ప్రకృతిలో పరవశించనిద్దాం

- కరస్పాండెంట్ రవిమారుత్

- ఘనంగా హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**



స్థానిక హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాలలో 24వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా జిల్లా యువజన క్రీడల శాఖాధికారి టి. సునీల్ రెడ్డి , క్వెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వై.నాగమణి , హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి , ప్రైమరి హెచ్.ఎం. కె. మానస విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా యువజన క్రీడల శాఖాధికారి టి. సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్య అనేది కేవలం పుస్తకాల జ్ఞానమే కాదు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణతో కూడిన సంపూర్ణ వ్యక్తిత్వ వికాసమే నిజమైన విద్య, క్రీడలు విద్యార్థుల జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. క్వెస్ట్ ఎడ్యుకేషనల్ చైర్మన్ డాక్టర్ వై. నాగమణి మాట్లాడుతూ బాల్యం ఎంతో విలువైనదని, ఎటువంటి భేషజాలు లేనటువంటి బాల్యానికి, రేపటి తరానికి కావలసిన అమూల్యమైన విజ్ఞానాన్ని, ఒత్తిడిలేని విద్యను అందిస్తూ, బాల్యానికి భరోసాను అందించమే హార్వెస్ట్ విద్యాసంస్థల అభిమతమని అన్నారు. "హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువునేర్పిస్తే శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి చూపుతారని తెలిపారు. చిన్నారులలో దాగిఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

- సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట

**భద్రాచలం ప్రభాతవార్త :**



భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు మరియు గిరిజన కుటుంబాలకు మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మారుమూల ప్రాంతాలలో రెవెన్యూ డివిజన్ పరిధిలో మండల రెవెన్యూ కార్యాలయాలలో పనిచేస్తున్న తాసిల్దార్లు, సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు మండల రెవెన్యూ కార్యాలయలలో పనిచేయుచున్న సిబ్బంది అందరూ సంతోషంగా మహాశివరాత్రి పర్వదినం వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరుతూ మరి ఒకసారి మహా శివరాత్రి పర్వదినం పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.




## విద్యార్థులు విద్యతో పాటు మంచి క్రమశిక్షణ నేర్చుకోవాలి

**- శ్రీ విద్య టెక్నో కృష్ణవేణి జానియర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకల్లో పుచ్చకాయల శంకర్, బద్దం శ్రీనివాస్ రెడ్డిలు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**






మణుగూరు పట్టణం లోని స్నేహ గార్డెన్ నందు ఆదివారం శ్రీవిద్య టెక్నో కృష్ణ వేణి జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్ డైరెక్టర్ బద్దల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కుల తో ముందుకు సాగాలని భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగలని విద్యతో పాటు మంచి అలవాట్లు, క్రమ శిక్షణ నేర్చుకోవాలని అన్నారు. ఈ సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించి, రాష్ట్ర , జిల్లా స్థాయి ర్యాంకులు సాధించాలని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ముఖ్యంగా సినియర్ విద్యార్థులు జానియర్ విద్యర్థులందరికి ఆదర్శంగా నిలిచి భవిష్యత్‌లో మంచి మార్కులు సాధించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రిన్సిపాల్. . పి. నా గేశ్వరరావు, డైరెక్టర్ సారంగ పాణి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పెద్దల సమావేశం

**- కోతుల బెడదపై చర్చ**

**అశ్వాపురం ప్రభాతవార్త ఫిబ్రవరి 14:**





మొండికుంట గ్రామపంచాయతీలో కోతుల బెడద రోజురోజుకీ పెరుగుతూ, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ వారిని గాయాల పాలు చేస్తున్న కారణంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉప సర్పంచ్ శివారెడ్డి అధ్యక్షతన గ్రామ పెద్దలతో, ప్రజలతో, వ్యాపారస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పక్కనే ఉన్న మల్లెల మడుగు నెల్లిపాక గ్రామపంచాయతీలలో కోతులను పట్టి అడవిలో వదిలేసే వారిని తీసుకువచ్చి పట్టిస్తున్నారని. అలాగే మన గ్రామంలో కూడా కోతులను వారిచే బోనులు ఏర్పాటు చేసి పట్టించి అడవిలో వదిలేయాలని తీర్మానం చేశారు. ఒక్కొక్క కోతిని పట్టించినందుకు 400 రూపాయలు అవుతుంది కాబట్టి గ్రామ ప్రజలంతా ఇంటికి ఒక 500 రూపాయల చొప్పున విరాళాలు సేకరించాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఉప సర్పంచ్ చలమల్ల శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, గ్రామ పెద్దలు కాసర బాధ శ్రీనివాస్, కమటం వెంకటేశ్వరరావు, పులసాని రామిరెడ్డి, పినికేసి సుధాకర్ రెడ్డి, పాయం సీతారాములు, వార్డు సభ్యులు రావిడి శంభారెడ్డి, రామగిరి శశిరేఖ, తదితరులు పాల్గొన్నారు.

**- మల్లెల మడుగులో...**

మల్లెల మడుగు గ్రామపంచాయతీలో సర్పంచ్ మచ్చ నరసింహారావు అధ్యక్షతన మొండికుంట, మల్లెలమడుగు నెల్లిపాక పంచాయతీల పెద్దల సంయుక్త సమావేశంలో కోతులను పట్టించుటకు మూడు గ్రామాలలో ఉన్నటువంటి కోతులను పట్టించుటకు కోతులు పట్టే వారితో బోనులు పెట్టి కోతులను పట్టి అడవిలో వదిలేయాలని ఒప్పందం కుదుర్చుకున్నారు.

## నేడే మహాశివరాత్రి.ముస్తాబైన శివాలయలు

**- ఏర్పట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులు**

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**





మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఆలయాలను కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మహాశివరాత్రిన జరగబోయే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి కాకతీయుల కాలంలో గోదావరి నది తీరాన చింతల బయ్యారం గ్రామంలో నిర్మించిన ఉమా నీలకంఠేసుకుని ఆలయం, అదేవిదంగా సీతంపేట, దుగిగేవల్లి, గొట్టెల్ల గ్రామలలో గల శివాలయాలను ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనునట్లు ఆలయ కమిటీ తెలిపారు. తెల్లవారుజామున 4గంటల నుండి భక్తులు గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరిస్తారు. ఉదయం నుంచే భక్తులు అభిషేకాలు పూజలు నిర్వహిస్తారు. అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలకు వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటుంటారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా చివరి రోజు నిర్వహించే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాలను పరిశుభ్ర పరుస్తూ, సర్వసుందరంగా తీర్చిదిద్దరు. భక్తుల కోసం చలువ పందిళ్లు, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయగా గోదావరి నది తీరాన లోతు ప్రదేశం హెచ్చరిక బోర్డులు స్థానికులు ఏర్పాటు చేశారు. గోదావరి దగ్గర స్నానమాచరిం చే మహిళ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక స్నాన ఘట్టాలను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరణకు పోలీస్ అధికారులు, స్థానిక పంచాయతీ అధికారులతో సమన్వయంతో చర్యలు చేపట్టి వాహనాల పార్కింగ్ ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. శివపార్వతుల దర్శనానికి వచ్చే భక్తులు భక్తి శ్రద్ధలతో ఆలయ కమిటీ నియమ నిబంధనలు పాటిస్తూ పూజా కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. జాతరకు వచ్చే పిల్లలు, పెద్దలను అలరించడానికి భజన, కోలాట సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయాల వద్దకు వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర చికిత్స నిమిత్తం ప్రత్యేక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

## ఈ నెల 16న మెగా హెల్త్ క్యాంప్

**- మణుగూరు లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, ప్రెసిడెంట్ షేక్ మీరా హుస్సేన్‌లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**



లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు, లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 16న మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ పిల్లారి శెట్టి హరిబాబు, ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ లు తెలిపారు. ఆదివారం మణుగూరు లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. యశోద హాస్పిటల్ హైదరాబాద్, మలక్ పేట్ వారి సౌజన్యంతో నిపుణులైన డాక్టర్స్ బృందం చే వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించనున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నిపుణులు ఆంకాలజిస్ట్ లు, గుండె వ్యాధి నిపుణులు కార్డియాలజిస్టు, ఎముకల వ్యాధి నిపులు ఆర్థో పెడిక్ స్త్రీల వ్యాధి నిపుణులు గైనకాలజిస్ట్ లు, జనరల్ మెడిసిన్ విభాగంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో 2డీ ఎకో, బిపి అండ్ ఈసీజీ, షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, బిఎంఐ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కావున మణుగూరు పరిసర ప్రాంత వాసులు ఈ సౌకర్యాన్నిఉపయోగించుకోవాలని వారు కోరారు. అనంతరం జోన్ చైర్ పర్సన్ ఈ కార్యక్రమ సమన్వయకర్త మొత్తం శెట్టి నాగేశ్వరరావుమాట్లాడుతూ లయన్ ఇంటర్నేషనల్ గ్లోబల్ కాజేసులో క్యాన్సర్ నిర్ధారణ పై ప్రత్యేక దృష్టితో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ముందస్తుగా పరీక్షలు నిర్వహించి వ్యాధులపై అవగాహనకల్పించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మణుగూరు డివిజన్ ప్రెసిడెంట్ సురేష్, సెక్రెటరీ ఎం శ్రీనివాసరావు, ట్రెజరర్ ఆడబాల నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు కత్తి రాము, చింతపల్లి శ్రీరాములు, దొబ్బల వెంకటప్పయ్య, బాబురావు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి స్నానగట్ల వద్ద జాగ్రత్తలు తప్పనిసరి: ఎస్ఐ సురేష్




**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరి స్నానగట్ల వద్ద భారీగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో చింతల బయ్యారం వద్ద హెచ్చరికలు ఏర్పాటు చేయడం జరిగింది అని ఇ బయ్యారం ఎస్ ఐ సురేష్ తెలియజేశారు. శివరాత్రి పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు గోదావరిలో లోతైన ప్రాంతాలకు వెళ్లవద్దని ఎస్ఐ సురేష్ సూచించారు. భక్తులు పవిత్ర స్నానాలు చేయడానికి గోదావరి తీరానికి చేరుకునే సమయంలో భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. గోదావరి నది లోతు తెలియని ప్రాంతాలకు వెళ్లడం ప్రమాదకరమని, పిల్లలను ఒంటరిగా వదిలేయవద్దని అయన హెచ్చరించారు. హెచ్చరిక బోర్డులను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించలన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పవిత్ర శివరాత్రి వేడుకలను ఆనందంగా, సురక్షి తంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బంది కి సహకరించాలని కోరారు.

# ఇల్లందులో కాశీ విశ్వేశ్వరుని కళ్యాణానికి ముమ్మర ఏర్పాట్లు

**- జగదాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం**

**- భక్తుల కోసం భారీ సౌకర్యాలు**

**- ధర్మకర్తలు శంకర్ లాల్ చౌరాసియా, బి.రాజేందర్**

**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇల్లందు పట్టణంలోని మెయిన్ రోడ్డు కూరగాయల మార్కెట్ వద్ద వెలసిన శ్రీ జగదాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం ముస్తాబవుతోంది. శనివారం జరగనున్న స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. చారిత్రక నేపథ్యం..







**- కాశీ నుంచి తెచ్చిన లింగం**

ఈ ఆలయానికి ఒక విశిష్టమైన చరిత్ర ఉంది. 1940 ప్రాంతంలో దివంగత సత్తులాల్ దమ్మిలాల్ వారి కుటుంబ సభ్యులు స్వయంగా కాశీ క్షేత్రం నుండి శివలింగాన్ని తీసుకువచ్చి ఇక్కడ ప్రతిష్టించారు. అప్పటి నుండి ఈ ఆలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. కాలక్రమేణా శ్రీ జగదాంబ అమ్మవారి విగ్రహంతో పాటు, ఆంజనేయ స్వామి, కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఉప ఆలయాలను నిర్మించి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉత్సవాల ప్రత్యేకప్రతి ఏటా మహాశివరాత్రి నాడు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ కాశీ విశ్వేశ్వరుని ఊరేగించి, కళ్యాణ మహోత్సవం నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడాశివరాత్రి రోజున భక్తులు జాగరణ చేసేందుకు వీలుగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్లు, తాగునీరు, ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. "లోక కళ్యాణం కోసం జరుగుతున్న ఈ జగదాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి."ఈ వేడుకలను దిగ్విజయం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తల కుటుంబ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# ఇల్లందు ఎమ్మెల్యేను అభినందించిన ముఖ్యమంత్రి

**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల్లో 24 వార్డులకు గానూ 19 వార్డులలో విజయం సాధించిన ఎమ్మెల్యే కోరం కనకయ్యను రాష్ట్ర ముఖ్యమంత్రి అనముల రేవంత్ రెడ్డి శనివారం అభినందించారు. ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర నీటి పారుదల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబుతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో సైతం ఇదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు.



# ఇల్లందులో బీసీ వాదం మోగింది

**- "కుల రాజకీయాలు కాదు.. సామాజిక న్యాయం కోసం పోరాటం"**

**- మడత వెంకట్ గౌడ్**



**ఇల్లందుఅర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

బీసీ కుల వాదం కాదు బీసీ వాదమేనని రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఏక్తా హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 24 వార్డులలో పాదయాత్ర నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని జనరల్ స్థానాలకు బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ లకు మద్దతు తెలపడం జరిగిందన్నారు. ఇల్లందులో ఓటర్లు బీసీలను ఎక్కువ శాతం గెలిపించడం సంతోషకరమన్నారు. కొన్ని వార్డులలో బీసీలు పోటీలో ఉన్నప్పటికీ కొన్ని శక్తులు వారిని అనుగదొక్కేందుకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. కొంతమంది స్వార్థపూరిత రాజకీయాల వల్లనే ఆ రెండు వార్డులలో ప్రచారం నిర్వహించి ప్రజల సహకారంతో వారిని ఓడించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పోలింగ్ సమయంలో ఎన్నికల విధుల్లో ఉన్న సిఐ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాడని ఆరోపించారు. అ ఒక్క వార్డుకు సీఐ ని ఇంచార్జ్ గా నియమించడం ఏమిటని ప్రశ్నించారు. 18 వ వార్డులో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేసి గెలవాలని ప్రయత్నాలు చేశారని, వాటిని ఓటర్లు తిప్పికొట్టారన్నారు. బీసీ జేఏసీలో తాను కీలకంగా ఉన్నందునే రాష్ట్ర జేఏసీ చైర్మన్ సూచనల మేరకు ఎన్నికల పోటీ నుండి తప్పుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మడత వెంకట్ గౌడ్ మద్దతు తెలిపిన వారే గెలవడం సంతోషకరమన్నారు. తాను వైస్ చైర్మన్ అని ప్రకటించుకున్న వ్యక్తిపై స్వతంత్ర అభివృద్ధి గెలవడం జరిగిందని, కబ్జాలు, దందాలు ఉండవద్దనే రెండు వార్డులపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తాను ప్రత్యక్షంగా హాజరుకాని వార్డులలో బీసీ జేఏసీ జెండాలు, మనుషులు వెళ్లి ప్రచారం నిర్వహించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తాను ఏమీ చేయలేదని, ఆ ఇద్దరు కోసమే పని పనిచేశానని పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ను కాంగ్రెస్ పార్టీలో జెండా మోసిన వారికి ఇస్తారా, పార్టీవాదం ఉన్న వారికా, డబ్బు ఉన్నవారికి ఇస్తారోనని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. వార్డులలో ఎవరికి టికెట్ ఇస్తే గెలుస్తారో అని సర్వే చేసినట్లే, చైర్మన్ ఎవరికి ఇస్తే అభివృద్ధి జరుగుతుందో సర్వే చేసి మంచి వ్యక్తులైన వారికే ఇవ్వాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వాదానికి అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏక్తా హౌస్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి చొరవ

**- నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు**

**- ప్రజల అభిమానం చురగొంటున్న సర్పంచ్**

**టేకులపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామపంచాయతీలో ఇళ్లపై నుంచి విద్యుత్ వైర్లు ఉండడంతో వాటిని తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేసి దగ్గరుండి పనులను పర్యవేక్షించిన మద్రాస్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోత్ గాంగ్లి నాగేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమస్యను పరిష్కారానికి చొరవ చూపి కోరం సురేందర్ సహకారంతో ఈ సమస్యను పరిష్కరించగలిగామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మద్రాస్ తండా ఉపసర్పంచ్ లింగా సెక్రెటరీ శోభన్ బాబు వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# మాజీ ఎమ్మెల్యే గుమ్మడికి హానరరీ డాక్టరేట్

**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**



చెన్నై గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం చెన్నై, మైలాపూర్ భారతీయ విద్యా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కు నామినేషన్ కమిటీ సభ్యుడు డాక్టర్ గౌని నర్సింహా గౌడ్, గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ యండి అరిఫుద్దీన్ లు హానరరీ డాక్టరేట్ అవార్డును అందజేశారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ (ఆనరిస్ కాసా) గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసినందుకు డాక్టర్ (ఆనర్స్) గుమ్మడి నర్సయ్య అందజేయడం సంతోషకరమన్నారు. గుమ్మడి నర్సయ్య అద్భుతమైన ప్రయాణాన్ని అభినందిస్తున్నామని తెలిపారు. గుమ్మడి నర్సయ్య భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలో విజయం సాధించాలని కోరారు. ఇల్లందు నియోజకవర్గానికి ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి సాధారణ జీవితం గడపడం గుమ్మడి నర్సయ్య మంచితనానికి నిదర్శనమన్నారు. గుమ్మడి నర్సయ్య సమగ్రత, ఉద్దేశ్యంతో సమాజానికి సేవ చేయడానికి అతని పని ఇంకా చాలా మందికి ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. నర్సయ్య ప్రస్తుత సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.




# నూతన బజాజ్ త్రీ వీలర్ ఆటో షోరూం ప్రారంభం

**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**



వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ వివిసి అండ్ వీఆర్ఏ చైర్మన్ సూచనల మేరకు ఇల్లందులోని కరెంట్ ఆఫీస్ వద్ద వెంకటరమణ బజాజ్ ఆటో త్రీ వీలర్ షోరూమ్ ను శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులకు త్రీ వీలర్ వాహనాలను అందుబాటులోకి తెచ్చేందుకు బజాజ్ ఆటో షోరూమ్ ను ఇల్లందులో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, బొజ్జాయిగూడెం ఉపసర్పంచ్ అరేం కిరణ్, కాంగ్రెస్ నాయకులు వడియాల చిట్టిబాబు, వరద రాంచందర్, బజాజ్ షోరూమ్ జియం రంజిత్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ భాస్కర్, బ్రాంచ్ మేనేజర్ రాయకంటి వినోద్, సర్వీస్ జియం రాజ్ కుమార్, సర్వీస్ మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**కారేపల్లి, ఫిబ్రవరి 14 : ప్రభాతవార్త**

సింగరేణి మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి ముద్దుబిడ్డ, ఇల్లెందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.



చెన్నై, మైలాపూర్ భారతీయ విద్యా భవన్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అవార్డును అందుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సేవలో నిమగ్నమై ఒక ప్రజా ప్రతినిధిగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా, నిబద్ధతైన సేవలు అందించినందుకు గాను యూనివర్సిటీ కమిటీ గుమ్మడి నరసయ్యను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సత్కరిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డా.గౌని నర్సింహ గౌడ్, నామినేషన్ కమిటీ మెంబర్ ఎండీ.అరిఫుద్దీన్ చేతుల మీదుగా గుమ్మడి నరసయ్య ఈ గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం మాజీ ఎంపీటీసీ పెదపోయిన ఉమా శంకర్ టేకులగూడెం గ్రామ సర్పంచ్ గుమ్మడి సందీప్ తొడిదలగూడెం గ్రామ సర్పంచ్ భానోత్ ప్రియాంక కుమార్ పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## కామేపల్లి మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో మెట్టు నరసయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో శివాలయం వీధికి చెందిన మెట్టు నరసయ్య కుటుంబానికి రూ.10వేలను అందజేశారు.సొసైటీ సభ్యుడు అయిన నరసయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో వారు ఆర్థిక



సహా యం అందజేశారు.ఆయన మృతి పట్ల తీవ్ర విచారమును వ్యక్తం చేశారు.కుటుం బ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్ర మంలో మత్స్య సొసైటీ చైర్మన్ అజ్మీర రాందాస్ నాయక్, సొసైటీ సభ్యులు అజ్మీర చిన్న,మెట్టు రాము,గంట హరీష్, గంట సాంబ,నాగేశ్వరావు,అజ్మీర బందర్, అజ్మీర కన్న,గంట కోటయ్య పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి,మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి నరసింహా రావు,కొర్ర రాములు,కొర్ర శంకర్,వార్డు సభ్యులు ఏనూటి శ్రీనివాస్,అజ్మీర శివ, అజ్మీర అఖిల్,మాజీ ఎంపిటిసి దొడ్డిగర్ల సుందరం,గ్రామ శాఖలు అధ్యక్షులు భూక్యా సీతారాములు పాల్గొన్నారు.

## ముందస్తు క్యాంపుల తో రాజకీయం రసవత్తరం

### కాంగ్రెసు లో క్యాంప్ రాజకీయాలు.

### వైరా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాప చంద్రకళనే ??

**వైరా టౌన్ ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12 మునిసిపాలిటీ వార్డులు గెలుచుకొంది. ఒకటి స్వతంత్ర అభ్యర్థి గెలుచుకోగా తన పార్టీల నుంచి గెలిచిన వారు చేయి జారకుండా కాంగ్రెస్ పార్టీ క్యాంపులకు తెరదీసింది. కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులను క్యాంపు తరలించింది. కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు గెలిచిన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల



విషయంలో ఉత్కంఠ ఉన్నందున కాంగ్రెస్ లో ఉన్న పోటీ రాజకీయం తమకు కలిసొస్తుంది అన్న ఆశలు బి ఆర్ఎస్ కి ఉంది అలాగే బిఆర్ఎస్ నుంచి గెలిచిన అభ్యర్థులును గాలం వేసేందుకు ఒక వర్గం ప్రయత్నిస్తుందని తెలుస్తోంది. వైరా మున్సిపల్ ఎన్నికల్లో వెన్నుపోటు రాజకీయాలకు కొంతమంది బలి అయిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ క్యాంపుకు గెలిచిన తమ అభ్యర్థులను తరలించింది ఇది ఇలా ఉండగా మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం ఎంతో ఆశపడ్డ 15 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాంపుడి రాజ్యలక్ష్మి ్మపై వెన్నుపోట్లు తో ఓడిపోయిందని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో మూడో వార్డు నుంచి గెలిచిన బొర్రా ఉమాదేవి, ఆరవ వార్డు నుండి గెలిచిన డాక్టర్ కాపా చంద్రకళ మధ్య పోటీ తీవ్రంగానే ఉంది. ఎన్నికల్లో పోటీ చేసే విషయంలోనే వెనక్కు తగ్గి పువ్వాళ దుర్గాప్రసాద్ సతీమణి నామినేషన్ను ఆమె ఉపసరించుకున్నారు. ఇక గెలిచిన ఈ ఇద్దరి మధ్య పోటీ తీవ్రంగానే ఉందని తెలుస్తోంది. అయితే గ్రూపు రాజకీయాల్లో భాగంగా అనుకున్న విధంగా ఆ గ్రూపుకు దక్కే అవకాశం లేదని తెలుస్తోంది. వారి ఆశల పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు విశ్వసినియ వర్గాల ద్వారా తెలుస్తుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆరో వార్డు కౌన్సిలర్ అయిన డాక్టర్ కాపా చంద్రకళకు ఈ పీఠం వరించనున్నదని కాంగ్రెస్ వర్గాలలో చర్చ నడుస్తోంది. ఇక ఏం జరుగుతుందో 16వ తారీకు వరకు వేచి చూడాల్సిందే మరి.

## శివరాత్రి పర్వదినానికి ముస్తాబైన శైవ క్షేత్రాలు

**కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**



శివరాత్రి పర్వదినం సందర్భంగా కామే పల్లి మండలంలో శివాలయాలు ముస్తా బైయ్యాయి.వివిధ రంగులతో,విద్యుత్ వెలుగులతో అలంకరించారు. ఉత్సవాల లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కామేపల్లి అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ శనివారం కోరారు.

## సీతారామ ప్రాజెక్టు వలన భూములు కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సత్వరమే పరిహారం అందజేయాలి

### కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించం

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుదుగ్గి కృష్ణ

**కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లిలో సకినాల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో రైతు సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మా ట్లాడుతూ మండలంలో సీతారామ ప్రాజెక్టు భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఏడు సంవత్సరాల నుండి బిఆర్ ఎస్ ప్రభుత్వం రైతుల భూములను ప్ర భుత్వ భూములుగా తీసుకొని సీతారామ ప్రాజెక్టుకు కేటాయించటం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు భూములు కోల్పోయిన రైతాంగా నికి నిధులు ఇస్తామని చెప్పి కాలయాపన చేస్తూ రైతుల భూములను రెవెన్యూ పహా ని నుండి తొలగించి రైతులకు నష్టపరి హారం లేకుండా రైతులకు రైతుబంధు రాకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశా రు.అనేకసార్లు ఉన్నత అధికారులను మంత్రులను కలిసినా ఉపయోగం లేదన్నారు.ఇప్పటికైనా మంత్రులు,అధి కారులు ఆలోచించి రైతులను ఆదుకోవా లని కోరారు.జిల్లాలో ఒకే రకమైన రేటును నిర్ణయించి పక్క మండలంలో ఇచ్చే నష్ట పరిహారం కామేపల్లి మండల రైతాగానికి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు సామ నర్సిరెడ్డి, సింగం వెంకన్న,షరీఫ్,బాలాజీ,గట్ల వీర య్య,భద్రయ్య,సిఐటియు మండల కన్వీనర్ బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**దమ్మపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావును అయ్యగారి పేట కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో పలు అంశాలపై నాయకులు తుమ్మలతో మాట్లాడ గా మున్సిపల్ ఎన్నికల విజయం నేపథ్యంలో ఈ సందర్భంగా అయ్యగారి పేట కాంగ్రెస్ నాయకులను మంత్రి తుమ్మల అభినందించారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో చల్లగుళ్ళ కృష్ణయ్య, నాగళ్ళ ప్రసాదు, బొంతు వేణు, నాగళ్ళ నాగేశ్వరరావు, నాగళ్ళ రామారావు తో పాటు ఆ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు శివ, వేణు, వినుకొండ కృష్ణ, టోపీ శ్రీను తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా స్రటోవా ఎన్నికలు

### నూతన అధ్యక్షులుగా పబ్బ వేణు కుమార్

**ఫిబ్రవరి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హన్మకొండ నక్కలగుట్టలోని సాయి రామ్ టవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శనివారం స్రటోవా అధ్యక్షులు వేముల సదానందం నేత అధ్యక్షతన జరిగాయి. నూతన అధ్యక్షులుగా పబ్బ వేణు కుమార్, ప్రధాన కార్యదర్శిగా కలకోట వెంకటేశ్వర్ రావు, కోశాధికారిగా చుంచు ఐసయ్య , ఉపాధ్యక్షులుగా శ్రీమతి దార్లపాటి సునిత, సహాయ కార్యదర్శిగా బాసాని ఉమాదేవి, కార్యవర్గ సభ్యులుగా దిగువ స్వర్ణలత,గంకిడి రామకృష్ణా రెడ్డి,ముఖ్య సలహాదారులుగా పూర్వ అధ్యక్షులు వేముల సదానందం నేతలు ఏకగ్రీవకంగా ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం తక్షణమే అమల్లోకి వచ్చినట్లుగా ఎన్నికల నిర్వహణ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన వేముల సదానందం నేత ప్రకటించారు. అనంతరం ప్రస్తుత అధ్యక్షులు వేముల సదానందం నేత నూతన అధ్యక్షులు పబ్బ వేణు కుమార్ కు బాధ్యతలు అప్పగించారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది. తమ కార్యవర్గానికి గత నాలుగు సంవత్సరాలుగా సహకరించిన సాయి రామ్ టవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు వేముల సదానందం నేత ధన్యవాదాలు తెలిపారు.

## మహాశివరాత్రి కి ఆర్టిసి ప్రత్యేక బస్సులు

### వరంగల్ I డిపో మేనేజర్ పి. అర్పిత

**ఫిబ్రవరి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్1 డిపో నుండి పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయానికి మరియు రామప్ప రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది అని డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. తేదీ 15 ఫిబ్రవరి , ఆది వారం ఉదయం నుండి ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు హన్మకొండ బస్ స్టేషన్ నుండి పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం కి కలదు. అలాగే రామప్ప దేవాలయమునకు ములుగు నుండి ప్రత్యేక బస్సులు ప్రతి 30 నిమిషములకు నడపబడును అని వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రత్యేక సేవల గురించి వివరాలు అందిస్తూ, డిపో మేనేజర్ శ్రీమతి పుప్పాల అర్పిత భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచామని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్రయాణాన్ని సులభతరం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని ఒక ప్రకటన తెలియజేశారు


# శంభో శివ శంభో శివరాత్రికి ముస్తాబైన స్నానాల లక్ష్మీపురం

## 15న మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయాల్లో ఏర్పాట్లు

### స్వామి కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాటు

*వైరా రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

మహాశివరాత్రి పండుగ సందర్భంగా వైరా మండలం స్నానాలక్ష్మీ పురం మహాశివరాత్రి జాతరకు ముస్తాబయింది డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామమైన స్నానాల లక్ష్మీ మ్రపురం గ్రామంలోని పురాతనమైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద 15వ తేదీ నుంచి ఐదు రోజులు పాటు జరగనున్న మహాశివరాత్రి జాతరకు ఏర్పాటు చేశారు ఈ గ్రామంలో అనాదిగా శివరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తారు భట్టి విక్రమార్క నందిని దంపతులు రామలింగేశ్వర స్వామి భక్తులుగా ఉన్నారు తాను ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ ఆలయ అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయించి ఇక్కడ జరిగే పనులను తరచూ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు వైరా నది ఒడ్డున ఉన్న ఈ దేవాలయానికి ప్రహరీ భక్తులకు విశ్రాంతి గదులు స్నాన ఘట్టాలు బాత్రూములు కళ్యాణమండపం వంటి తదితర నిర్మాణాలు చేస్తున్నారు ఈ జాతర విశిష్టతను మరింతగా పెంచేందుకు ఈ ఏడాది నూతనంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ ఉషారాణి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . శివరాత్రి పురస్కరించుకొని నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్స వంలో డిప్యూటీ సీఎం భట్టి దంపతులతోపాటు స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ దంపతులు పాల్గొన్నట్లు సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు తెలిపారు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనా లని తెలిపారు ఈ మహాశివరాత్రి సందర్భంగా వైరా పరిసరాల్లోని దాదాపు ఆరేడు మండలాల నుంచి 50 వేల నుంచి లక్ష మంది భక్తులు స్నానాల లక్ష్మీ మ్రపురానికి తరలి వస్తారని కారులు భావిస్తున్నారు. భక్తులు వేకువజాము నుంచే ఆలయానికి తరలిరానున్నారు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా కార్యనిర్వాహక అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. గత ఏడాది కాలంలో అసువులు బాసిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు పెండ ప్రధాన అంటూ తీర్చుకుని ఆ తర్వాత శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నారు రాత్రి నిర్వహించే శివపార్వతుల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆల్నయలో చలువ పందిళ్లు క్యూ లైన్ ఏర్పాటు చేసి దర్శనానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. శనివారం తెల్లవారుజామున ఒంటిగంట నుంచి శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించనున్నారు రాత్రి 12 గంటలకు శివపార్వతుల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు భక్తులు జాగారంతో స్వామి కళ్యాణంలో పాల్గొంటారు కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ అందించనున్నారు ఆలయం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు వైద్య సేవలు అందుబాటులో ఉంచుతున్నారు జాతర జోరు స్నానాలక్ష్మీ పురంలో ఈ ఏడాది భక్తులకు పూజా కార్యక్రమాలతో పాటు వినోదం కోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు ముఖ్యంగా చిన్నారుల కోసం ఆకాశంలో విహరిస్తున్న ప్రత్యేక రైడ్ల ప్రధానాకర్షణంగా నిలవనున్నాయి వీటితో పాటు రాత్రి వేళలో భక్తులను అలరించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు శివయ్య సన్నిధికి మార్గం సుగమం స్నానాల లక్ష్మీ మ్రపురం లో ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులకు భారీగా తరలివచ్చే జాతరలో ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టింది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వైరా తల్లాడ ప్రధాన రహదారి నుంచి ఆలయానికి అనుసంధానంగా ఉన్న బివి మల్లు నూతన రహదారిని అందుబాటులోకి తెచ్చారు తాటిపూడి నుండి వచ్చేవారు ముసలమడుగు లేదా గండగల పాడు మీదగా రావాలని ఎస్సై రామారావు సూచించారు శివరాత్రికి ప్రత్యేక బస్సులు శివరాత్రి సందర్భంగా వైరా బస్టాండ్ నుండి స్నానాలక్షి పురం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్ రామయ్య తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 15వ తేదీ ఆదివారం తెల్లవారుజామున ఉదయం 3 గంటల నుండి వైరా బస్టాండ్ నందు ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని అదేవిధంగా ఆరోజు స్వామి వారి కల్యాణం అయిపోయేంత వరకు కూడా స్థానాలక్షి పురం నుంచి వైరాకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని మేనేజర్ తెలిపారు ఈ స దవకాశాన్ని వైరా మరియు పరిసర ప్రాంతాల భక్తులు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు భక్తులకు అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు





## నేడు కోటిలింగాల జాతర ప్రారంభం

### పోలంపల్లి సర్పంచ్ పర్యవేక్షణలో విస్తృత ఏర్పాట్లు

*కారేపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

ఇల్లందు డివిజన్లోని అతి పెద్ద జాతరైన కోటిలింగాల జాతర మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ప్రారంభమవుతుందిసింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోటిలింగాల దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న జాతరకు శనివారం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. శనివారం ఎం పి ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా పోలంపల్లి సర్పంచ్ హేమలత బాలాజీ, మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా సహా పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర ప్రాంగణంలో పారిశుద్ధ్య పనుల కోసం ఆరు బృందాలను నియమించినట్లు వెల్లడించారు. అదేవిధంగా వివిధ శాఖల సమన్వయంతో స్వామివారి దర్శనం సాఫీగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, విద్యుత్, రవాణా తదితర సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలం వెంకటేశ్వర్లు, భాగ్యనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హిరాలాల్, గ్రామపంచాయతీ కార్యదర్శులు అనిల్, నెహ్రూ, నిరంజన్ కుమార్, సంతోష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులకు మేకాలకుంట సర్పంచ్ భూక్యా అనిత..

### ఉత్తర్వులు మంజూరు చేసిన డిపిఓ .

*కొణిజర్ల ఫిబ్రవరి 14 ప్రభాత వార్త:*

హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ భవన్ లో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహిళా గ్రామ పంచాయితీ సర్పంచ్ల శిక్షణా తరగతులకు కొణిజర్ల మండలంలోని మేకలకుంట గ్రామ సర్పంచ్ భూక్యా అనిత జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఎంపిక చేశారు. ప్రతి జిల్లా నుంచి నలుగురు మహిళా సర్పంచులను ఈ శిక్షణా తరగతులకు ఆహ్వానం అందిస్తున్నారు. అందులో భాగంగా గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న మేకల కుంట సర్పంచిని ఈ శిక్షణ తరగతులు కు ఎంపిక చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు ఉత్తర్వులు



జారీ చేశారు. స్థానిక పాలనలో మహిళా సాధికారత అనే అంశంపై ఐదు రోజులపాటు శిక్షణను ఇవ్వనున్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో వైరా మండలం లోని విప్పలమడక సర్పంచ్ మేడా హేమిమ చక్రపాణి, రఘునాథపాలెం మండలంలోని జీకే బంజర సర్పంచ్ ఎం.జ్యోతి, చింతగుర్తి టీ.ప్రియాంక,ఈ తరగతులకు ఎంపిక చేశారు.




## వైరా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను సన్మానించిన మాజీ మంత్రి పువ్వాడ

*వైరా టౌన్ ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీకీ జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్,సిపిఎం,సిపిఐ కౌన్సిలర్లకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం తన క్యాంప్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి,తిరుపతి శివ కుమారి,చిలక చిన్న కోటయ్య,కిన్నెర కృష్ణ,దొంతెబోయిన వెంకటేశ్వర్లు,మాదినేని సునీత,నల్లమోతు శైలజ లను సన్మానించి



శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ మిత్రపక్షాలు కలిసి పొత్తులతో అధికార పార్టీకీ ఎదురొడ్డి పోరాడి విజయం సాధించామని ప్రజలు ఒకసారి పాలించే పాత్ర ఒకసారి ప్రతిపక్ష పాత్రను ఇస్తారని ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రతో కౌన్సిల్ లో ప్రజలు తరపున పోరాడాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ కి ఎదురులేదు అన్న వాళ్ళకి మనము గట్టిగా దీటుగా పోటీ ఇచ్చామని నేను బాధ్యత తీసుకున్న అని తెలిసి అధికార పార్టీ ఎన్ని ఎత్తులు వేసిన మన బీఆర్ఎస్ అభ్యర్థులు వెనకాడకుండా ఎదురు పోరాడన్నారు.రాష్ట్రంలో చాలా చోట్ల హంగ్ ఏర్పడిందని బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక స్థానాలు సాధించామని కొత్తగూడెం కార్పొరేషన్ కూడా హంగ్ రావడం వలన సింగరేణి బొగ్గు కుంబకోణానికి వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ మద్దతు తెలిపామని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి,జిల్లా నాయకులు మంజుల మదనలాల్,లకావత్ గిరిబాబు,మాజీ ఎంపిపి కృష్ణార్జునరావు,సీనియర్ నాయకులు విశ్వేశ్వర్రావు,వైరా మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు,టౌన్ అధ్యక్షుడు సురేష్,సిపిఎం కార్యదర్శి భూక్యా వీరభద్రం,సిపిఐ కార్యదర్శి ఎర్రా బాబు,నాయకులునాగభూషణం,కొత్త వెంకటేశ్వర్లు,సుధీర్,కిరణ్, ప్రసాద్,దొండపాటి రమేష్,బోసు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి


*తల్లాడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని రైతు సంఘం నాయకులు సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన తల్లాడ దొడ్డా కృష్ణయ్య భవన్లో రాజా రావు అధ్యక్షతన జరిగిన విద్యుత్ మీటర్ రీడింగ్ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటిను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా అశోక్, డివిజన్ అధ్యక్షులుగా రాజారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రామకృష్ణ, కార్యదర్శులు డి. సురేష్, ఉపాధ్యక్షులుగా ఎస్. వంశీ, ఎస్. రాము, సహాయ కార్యదర్శులుగా హరి, నరేష్, కోశాధికారిగా రాజేష్లను ఎన్నుకున్నారు.



## కళ్యాణ వేదికను ప్రారంభించిన మంత్రి తుమ్మల...

**సత్తుపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**





సత్తుపల్లి మండలం గంగారం గిరిజన 15వ బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన దేవాలయ కళ్యాణ మండపాన్ని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. మంత్రి తుమ్మలను బెటాలియన్ కమాండెంట్ ఏ అంజయ్య ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించారు. మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి ( చిట్టి నాయన) వారి కుమారుడు గ్రామ అభివృద్ధి దాత మండల యువ కాంగ్రెస్ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) లసహాయ సహకారాలతో ముందుకొచ్చి ఉదారంగా నిర్మించిన ఈ కళ్యాణ మండపం బెటాలియన్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు శుభ కార్యక్రమాలు వివాహాలు ఇతర సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా అన్నారు. సమాజ సేవా భావంతో ముందుకొచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న దాసరి మధుమోహన్ రెడ్డిని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అభినందించారు. సిబ్బంది సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ వేదిక భవిష్యత్తులో ఆదర్శంగా నిలుస్తుందని, బెటాలియన్ సిబ్బంది కి అవసరమైన పనులు ఏవైనాతన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం ద్వారా చేయటానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి తుమ్మల అన్నారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో ముందుకు వచ్చే కార్యక్రమాలు చేస్తున్న దాతలు మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి దంపతులను బెటాలియన్ కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుసన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి అసిస్టెంట్ కమాండెంట్ బి వేణుగోపాల్ రెడ్డి ఆర్ఐ లు రామ సత్యనారాయణ, ఉదయ్ కుమార్, వార్డ్ నెంబర్ కావేటి అప్పారావు, కోలగట్ల చెన్నారావు , జల్లిపల్లి వాసుదేవరావు, తదితరులతో పాటు ఆర్ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## వెంకమ్మ పార్థివ దేహాన్ని కిమ్స్‌కి దానం ఇచ్చిన కుటుంబీకులు...

### - సంతాపం తెలిపిన సర్పంచ్ అమ్ములు....

**సత్తుపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల పరిదిలోని బేతుపల్లి



గ్రామానికి చెందిన నల్లమోతు వెంకమ్మ (82), గురువారంఅనారోగ్యంతో మృతి చెందారు. వెంకమ్మ పార్థివ దేహానికి బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్ నివాళి అర్పించి, ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సత్తుపల్లి లైన్స్ క్లబ్ నేత్ర నిధి ఆధ్వర్యంలో కిమ్స్ మెడికల్ కళాశాలకు మృతదేహాన్ని తరలించారు. పార్థివ దేహం వైద్య విద్యార్థులకు విద్యాభ్యాసానికి ఉపయోగపడాలని, కుమార్తెలు బొంతు అనసూర్య, తన్నీరు పుష్పావతి లతో మాట్లాడి, మరణానంతరం అగ్గిపాలయ్యే నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి ఉపయోగపడాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల సమ్మతితో సత్తుపల్లి లయన్స్ క్లబ్ నేత్రనిధి ఆధ్వర్యంలో వాహనం ఏర్పాటు చేసి, అనంతరం ఆమె పార్థివ దేహాన్ని కిమ్స్ మెడికల్ కళాశాల, నార్కెట్పల్లికి తరలించారు. గ్రామస్థులు సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్ను అభినందిస్తూ, ఆయన తీసుకున్న నిర్ణయం వైద్య విద్యార్థులకు ఉపయోగపడుతుందని పేర్కొంటూ వెంకమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

# మహాశివ రాత్రికి ముస్తాబైన నీలాద్రి శివాలయం

**పెనుబల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**





మహాశివ రాత్రి పర్వదినం పురస్కరించుకుని మండల పరిధిలోని శ్రీ నీలాద్రీశ్వరుని ఆలయం ముస్తాబైంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో మండలం లోని నీలాద్రి శివాలయం పలు గ్రామాలలో ఉన్న శివాలయాలు ముస్తాబయ్యాయి. పూర్వము కాకతీయుల కాలంలో 11వ శతాబ్దంలో వెలిసిన నీలాద్రి ఈశ్వరాదేవాలయం శివాలయ దేవస్థానము ఇక్కడ లింగాకారంలో వెలిసిన స్వామివారికి అభిషేకములు చేస్తారు. కోరికలు తప్పక తీరుతాయని భక్తుల నమ్మకము. ఈ ఆలయం ఇటీవల కాలంలో అభివృద్ధి చేసారు. గతంలో స్థానికులు ఆధ్వర్యంలో లో ఉండేది. కాలక్రమేన దేవాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహణ జరుగుతుంది భక్తులు, దాతలు సహకారంతో ఆలయ జీర్ణోద్ధరణ జరిగింది. ప్రతిరోజు నిత్య దూప దీప నైవైద్యములతో దేదీప్యమానంగా వెలుగుతున్న ఈ ఆలయంలో స్వస్తి శ్రీ చాంద్రమానేన విశ్వాసు నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి అనగా శనివారం నుండి ఈ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ పరిపాలకులు తెలిపారు. మండలంలో పెద్ద తిరుణాల్లు జరుగుతాయి. ఇక్కడికి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరువుతారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తారు. భారీ పోలీస్ బందోబస్తూ నిర్వహిస్తారు. సత్తుపల్లి, కొత్తగూడెం, ఆంధ్ర ప్రదేశ్ లోని కృష్ణ జిల్లా తిరువూరు, విస్సన్నపేట, నూజీవిడు, ప్రాంతలా నుండి ఆర్టిసి బస్సులు ఏర్పాటు చేస్తాయి. మండలం లో గట్టుగుడెం శివాలయం, ముత్తగూడెం, పులిగుండాల, గంగా పరమేశ్వర దేవాలయ ఆదివారం జరుగు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో జిగేల్ జిగేల్ మంటూ ముస్తాబయ్యాయి. 14వ తేదీ శనివారం ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవాసనం, అభిషేకములు, తీర్థ ప్రసాదములు, అంకురారోపణ సేవా, సహస్రనామార్చన, తీర్థప్రసాదముల వినియోగం, 15వ తేదీ ఆదివారం ఉదయం మహాశివరాత్రి రోజున సుప్రభాత సేవ ,ఏకరూప రుద్రాభిషేకములు, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, లింగోద్భవ కాలం లో విశేష అభిషేకములు, ఆదివారం శివ కళ్యాణం జరుపుతారు. 16వ తేదీ సోమవారం సుప్రభాత సేవ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, స్వామివారి తెప్పోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వినియోగము ,కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ పరిపాలకులు రజనికుమారి తెలిపారు .ఈ దేవాలయాలకు ఆంధ్ర తెలంగాణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆలయ పరిపాలకులు తెలిపారు. నీలాద్రి లో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు అధికారులు ఏర్పాటు చేశారు.

## కల్లూరు మున్సిపాలిటీ పీఠంపై కూర్చునేది ఎవరో..?

### - చైర్ పర్సన్ మేయర్ అభ్యర్థులపై పార్టీ కసరత్తు


**కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**


మున్సిపాలిటీ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మొదటిసారిగా తొలి మున్సిపాలిటీ పీఠంపై ఎవరో కూర్చోనేది ఎవరో అంటూ కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లలో చర్చలు కొనసాగుతున్నవి. మున్సిపాలిటీ పీఠం ఎస్ టి కి రిజర్వేషన్ కాగా గెలుపొందినది మోహన్ నాయక్ ,రాంబాయి , మారోని ,అర్హతగా ఉన్నారు. చైర్పర్సన్ మేయర్ పదవులకు పూర్తిస్థాయిలో ఓట్లు ఉండగా ఉన్నవారిలో పదవులకు ఎవరెవరు అర్హులు అనేది అధిష్టానం గత రెండు రోజులుగా జల్లెడ పడుతున్నారు. అయితే వీరందరూ కూడా విహారయాత్రకు తరలి వెళ్ళగా వారి అర్హుల జాబితాను జల్లెడ పడుతున్నారు. ఉన్న పదవులకు ఆ ముగ్గురులో ఎవరు ఏమిటి అనేది పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి నేతల ఆలోచనలు సమాచారాన్ని విద్యా అర్హతను తీసుకొని పరిశీలిస్తున్నారు .శిబిరాల వద్ద చర్చలు కొనసాగుతున్నవి సోమవారం జరుగునున్న చైర్పర్సన్ మేయర్ ఎన్నికలకు నేరుగా మున్సిపాలిటీ కార్యాలయానికి కౌన్సిలర్లు రానున్నట్లు సమాచారం. గెలిచిన అభ్యర్థులలో ఒకరు పురుషులు కాగా మరో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఎవరిని పీఠంపై కూర్చుంటారు అనేది సందేహంలో సందిగ్ధంలో ఉన్నారు. రాష్ట్ర ముఖ్య నేతలు మంత్రులు కల్లూరు పీఠంపై ప్రత్యేక దృష్టి సారించి చర్చలు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నవి. సోమవారం జరుగు ఎన్నికకు ఓటింగ్ విధానం పై శిబిరంలో కౌన్సిలర్లకు శిక్షణ ఇస్తున్నారు.




## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్లూరు మండలంలో ముస్తాబైన శివాలయాలు

**కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**





మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న శివాలయాలు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబయ్యాయి కల్లూరు మున్సిపాలిటీ లోని శ్రీ కాశ్మీర్ మహాదేవ క్షేత్రం పూర్వము కాకతీయుల కాలంలో 11వ శతాబ్దంలో వెలిసిన శ్రీ శివాలయ అప్పయ్య స్వామి దేవస్థానము ఇక్కడ లింగాకారంలో వెలిసిన స్వామివారికి అభిషేకములు చేసినచో కోరికలు తప్పక తీరుతాయని భక్తుల నమ్మకము ఈ ఆలయం ఇటీవల కాలంలో శిథిలావస్థలో ఉన్నటువంటి వలన దేవాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో భక్తులు మరియు కాకతీయ సిమెంట్ సుగర్స్ పరిశ్రమ వారి సహకారంతో ఆలయ జీర్ణోద్ధరణ జరిగింది. ప్రతిరోజు నిత్య దూప దీప నైవైద్యములతో దేదీప్యమానంగా వెలుగుతున్న ఈ ఆలయంలో స్వస్తి శ్రీ చాంద్రమానేన విశ్వాసు నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి అనగా ఆదివారం నుండి ఈ యొక్క ఉత్సవాలు జరుగుతాయని ఆలయ పరిపాలకులు తెలిపారు చిన్న కోరు కొండిలోని భ్రమరాంబ శివాలయం, రావికంపాడు లోని గంగా పరమేశ్వర దేవాలయం, లింగాలలోని భద్రకాళి దేవాలయం ,కల్లూరు లోని కనకగిరి శివాలయం, ఎన్ఎస్పి క్రాస్ రోడ్ లోని భద్రకాళి సమేత దేవాలయాలు ,ఆదివారం జరుగు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో జిగేల్ జిగేల్ మంటూ ముస్తాబయ్యాయి. 14వ తేదీ శనివారం ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ పుణ్యాహవాసనం అభిషేకములు తీర్థ ప్రసాదములు అంకురారోపణ సేవా సహస్రనామార్చన తీర్థప్రసాదముల వినియోగం 15వ తేదీ ఆదివారం ఉదయం మహాశివరాత్రి రోజున సుప్రభాత సేవ ,ఏకరూప రుద్రాభిషేకములు, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, లింగోద్భవ కాలం లో విశేష అభిషేకములు, 16వ తేదీ సోమవారం సుప్రభాత సేవ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, స్వామివారి తెప్పోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వినియోగము ,17వ తేదీ సుప్రభాత సేవ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం లు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ పరిపాలకులు ఎస్ వి డి ప్రసాద్ తెలిపారు .ఈ దేవాలయాలకు ఆంధ్ర తెలంగాణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆలయ పరిపాలకులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మహా అన్నదాన కార్యక్రమం తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ పరిపాలకులు తోపాటు అర్చక సిబ్బంది సురేష్ శర్మ భక్త బృందం తెలిపారు.

# రంగునీళ్లకు నోచలేదా నందీశ్వరా..??




శివాలయం ప్రాశస్త్యాన్ని తెలిపే నంది విగ్రహాలకు పరాభవం మహాశివరాత్రి సందర్భంగా కనీసం రంగులు వేయకుండా వదిలేసిన వైనం దుమ్మూ,ధూళితో వెలవెలబోతున్న నంది విగ్రహాలు ఈవో, ఆలయకమిటీ తీరుపై సర్వత్రా విమర్శలు భక్తుల మనోభావాలను కించపరిచడమే అంటున్న మండలవాసులు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి..

**కూసుమంచి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :**

పురాణ గాథలలో నందీశ్వరుని గురించి చాలా గొప్పగా అభివర్ణించారు మన పూర్వీకులు. రావణుడు తన పుష్పక విమానంలో ప్రయాణిస్తూ కైలాస పర్వతం మీదుగా వెళ్లడానికి ప్రయత్నిస్తే.. శివుడు, పార్వతీదేవి ఏకాంతంలో ఉన్నందున ఎవ్వరినీ అటువైపు వెళ్లనివ్వకుండా నంది కాపలా ఉంటాడు. రావణుడి విమానాన్ని నంది అడ్డుకోగా, రావణుడు కోపంతో నందిని చూసి కోతి ముఖం కలిగినవాడా అని ఎగతాళి చేస్తూ అవమానించి పరాభవం పాలు చేస్తాడు. తన రూపం గురించి ఎగతాళి చేసిన రావణుడిపై ఆగ్రహించిన నంది, ఒక కోతి వల్లే నీ లంక, నీ వంశం నాశనం అవుతాయి అని రావణుడిని శపిస్తాడు. ఆ శాపమే తర్వాతి కాలంలో హనుమంతుని రూపంలో లంకా దహనానికి, రావణ సంహారానికి దారితీసింది. ఈ పరాభవం తర్వాత రావణుడు గర్వంతో కైలాస పర్వతాన్ని ఎత్తడానికి ప్రయత్నిస్తాడు. అప్పుడు శివుడు తన కాలి బొటనవేలితో పర్వతాన్ని నొక్కగా, రావణుడు పర్వతం కింద నలిగిపోయి శివ తాండవ స్తోత్రం చేస్తూ శివుని అనుగ్రహం పొందుతాడు. ఇది నందీశ్వరుని అవమాన పరిస్తే రావణునికి కలిగిన నష్టం. శివుని వాహనమైన నందిని తక్కువ అంచనా వేయడం వల్లే రావణుడు తన సర్వస్వాన్ని కోల్పోవలసి వచ్చింది. కూసుమంచి మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి ప్రాచీన శివాలయానికి(గణపేశ్వరాలయం) వెళ్లే మార్గంలో మాజీ సర్పంచ్ రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన 56 నంది విగ్రహాలకు దేవాదాయశాఖ నుంచికానీ, పంచాయతీ నుంచి కానీ, ఆలయ కమిటీ నుంచి కానీ కనీసం రంగు (పేయింట్) వేయకపోవడంతో వెలసిపోయి, దుమ్మూధూళి కొట్టుకుని వెక్కిరిస్తున్నతీరు మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దక్షిణ భారతదేశంలోనే అత్యంత పెద్దదైన శివలింగం ఉన్న ఆలయానికి వెళ్లే మార్గంలో ఉన్న నంది విగ్రహాలకు పండుగ సందర్భంగానైనా రంగులు అద్దకపోవడంపై అధికారుల తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భక్తుల మనోభావాలు దెబ్బతీయడమే..శివాలయానికి వచ్చే భక్తులు మార్గంలోని స్వాగత తోరణం నుంచి ఉన్న నంది విగ్రహాలకు పూలదండలు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు కొట్టుకుంటూ ఆలయానికి చేరుకుంటారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు ఇతర ప్రముఖులు సందర్శించుకునే శివాలయం మార్గంలోని నంది విగ్రహాలు రంగువెలసి బోసిబోయి ఉండటం సంబంధిత అధికారులకు కనిపించలేదా...? అని ప్రశ్నిస్తున్నారు. అలాంటి ఆదరణ ఉన్న నంది విగ్రహాలను పట్టించుకోకుండా అశ్రద్ధ చేయడంపై బీజేపీ నాయకులు, శివభక్తులు పెదవి విరుస్తున్నారు.దేవాదాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి..శివాలయానికి వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన శివుని వాహనమైన నంది విగ్రహాలపట్ల అశ్రద్ధ వహించిన అధికారులపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని భక్తుల మనోభావాలకు విలువ ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు. ఆలయకమిటీ సభ్యులు ఆలయానికి సంబంధించిన ఆదాయ వనరులైన కొబ్బరికాయల కొట్లు, బొమ్మల విక్రయశాలలు, తదితర షాపుల ఏర్పాటుపై ఉన్న ఆసక్తి మార్గంలోని నంది విగ్రహాలపై చూపకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.






## కోదండరామ్ ను విమర్శించే స్థాయి కవితకు లేదు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఉద్యోగాల క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు డిమాండ్ చేశారు. శనివారం కొత్తకొత్తూరు గ్రామం నందు విలేకరులతో గోపగాని శంకరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాల క్యాలెండర్ ను ప్రకటించి చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని చెప్పారు ఉద్యమకారుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ రెండు వర్గాల ఆగ్రహానికి గురికావద్దని ఆయన చెప్పారు. పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి తాము సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలుపుకు సహకరించినట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాలు రేవంత్ రెడ్డి పాలన కు రెఫరెండం అన్నారు. బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ పై మాజీ ఎమ్మెల్సీ కవిత అవాకులు, చివాకులు పేలటం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. కోదండరామ్ ను విమర్శించే స్థాయి కవితకు లేదన్నారు. తీరు మారకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే జిల్లాలలో అన్ని కమిటీలను ఏర్పాటు చేసి టీజేఎస్ పార్టీ బలోపేతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. నేలకొండపల్లి లో జరిగిన టీజేఎస్ పాలేరు డివిజన్ సదస్సు ను విజయవంతం చేసినందుకు ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు బీ.రాజేంద్రనాయక్, మాదాసు శ్రీనివాసరావు, గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :**

ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని తిరుమలాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ వెల్లడించారు. శనివారం తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని చెప్పారు. పారిశుద్ధం పట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యంను సహించేది లేదన్నారు. గ్రామాభివృద్ధిలో ఇటు పాలకులు, అటు ప్రజలు, అధికారులు ఐక్యంతో ముందుకు సాగాల్సిన. అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి లో ఇంటింటా సర్వే చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో తిరుమలాపురం గ్రామ ఉపసర్పంచ్ వీరబాబు, ఏఎన్ఎం వై.రాణి, అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి, ఆశా వర్కర్ కె.రమణ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో సౌకర్యం ఏర్పాటు

**కూసుమంచి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :**




మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఆదివారం కూసుమంచి బస్టాండ్ సెంటర్ నుంచి శివాలయం వరకు ఉచితంగా ఆటో సౌకర్యం తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో కల్పించినట్లు హాస్పిటల్ అధినేత ఇంటూరి నాగరాజుచౌదరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం కూసుమంచి బస్టాండ్ సెంటర్ నుంచి శివాలయం వరకు ఆదివారం రోజు ఆటో సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా భక్తులకు పులిహోర ప్రసాదం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని భక్తులు అధిక సంఖ్యలో ఉపయోగించుకొని దైవ దర్శనం చేసుకోవాలని కోరారు. తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా భక్తులకు పులిహోర ప్రసాదం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా భక్తుల సౌకర్యార్థం పులిహోర ప్యాకెట్లు, మంచినీటి సౌకర్యం, ఆటో సౌకర్యాన్ని ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకొని పరమశివుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# పర్యావరణ పరిరక్షణే సాక్షం లక్ష్యం

**కూసుమంచి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :**

పర్యావరణ పరిరక్షణే తమ లక్ష్యం అని సాక్షం బాధ్యులు అన్నారు. సంరక్షణ క్షమత మహోత్సవ్(సాక్షం) అనేది పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ పరిధిలోని పెట్రోలియం పరిరక్షణ పరిశోధన సంఘం (పీసీఆర్ఏ) నిర్వహించే వార్షిక, నెల రోజుల దేశవ్యాప్త ప్రచారం ఖమ్మంలో శనివారం నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీ, ఇంధన సామర్థం, స్థిరత్వాన్ని ప్రోత్సహించడం ఈకార్యక్రమం లక్ష్యం అని తెలిపారు. పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి పెట్రోలియం ఉత్పత్తులను సంరక్షించాల్సిన అవసరం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఇండేన్ గ్యాస్ డీలర్లు తెలిపారు. ప్రచారంలో పరిశుభ్రమైన ఇంధనాలు, ఇంధన సామర్థం, కార్బన్ పాదముద్రలను తగ్గించడానికి గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ వైపు మళ్లడం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని మధురా నగర్ రోడ్డు నెంబర్ 12 నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు ఇండేన్ డీలర్లు, సిబ్బంది అవగాహనర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండేన్ గ్యాస్ సంస్థ సికింద్రాబాద్ డివిజన్ జనరల్ మేనే జర్ సతీష్ కిషన్, సేల్స్ మేనేజర్ గయని ప్రవీణ్, ఇండేన్ గ్యాస్ కూసుమంచి ఏజెన్సీ మేనేజర్ పెనుమూరి శ్రీనివాసరావు, పలువురు డిస్ట్రిబ్యూటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు శివపార్వతుల కళ్యాణం

### దాత సహకారంతో మైక్ సెట్ వితర ణ

**కారేపల్లి ఫిబ్రవరి14 (ప్రభాతవార్త):**



మండల కేంద్రమైన కారేపల్లి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి 0కొత్త కమలాపురం గ్రామానికి చెందిన గుండోజు తిరుమలాచారి దేవాలయ కమిటీ సభ్యులకు మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. శనివారం దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి,వేములూరి కోటా చారి,కమిటీ సభ్యులు అద్దంకి వీరభద్రాచారి, గుండోజు వీరబ్రహ్మం సమక్షంలో ఈ మైక్ సెట్ ను అందించారు. పోతులూరి వీరబ్రహ్మం దేవాలయానికి 22 వేల రూపాయలతో మైక్ సెట్ విచారణగా ఇస్తున్నట్లు దాత గుండోజు తిరుమల చారి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామమూర్తి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా దేవాలయంలో ఆదివారం సాయంత్రం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. దేవాలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ రత్న విలాసాచారి, మియాపురం రమేష్, శ్రీరామోజు రమేష్,కొమ్ము ఉపేందర్,గుండోజు శ్రీను, మోదేపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

**వనవాసీకు బెడ్స్ అందించిన రాహుల్ దంపతులు**

**అటవీశాఖ సెక్షన్ అదికారి ఇందుర్తి రాజేష్**



చర్ల, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త ) :
విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యశించాలని మీకు మేమంతా అండగా ఉన్నామని అటవీశాఖ సెక్షన్ అదికారి ఇందుర్తి రాజేష్ అన్నారు. రాజేష్ సోదరుడు అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న ఇందుర్తి రాహుల్ సుధారాణి దంపతుల కుమారుడు రోహన్ జన్మదినం సందర్భంగా 15 వేలరూపాయల విలువచేసే ఆరు బెడ్స్ విద్యార్థులకు భోజనం నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, స్వీట్స్, కారా అందచేసారు. ఈ సందర్భంగా కొమరం భీం విద్యార్ధి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో రాజేష్ విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు తమ నమ్మకానికి అనుగుణంగా చదువులను సాగించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. చదువులతో పాటు క్రమశిక్షణ అందించి విద్యార్థులకు వనవాసి కళ్యాణ పరిషత్ భరోసా కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ ప్రతిభను గమనించిన తన సోదరుడు రాహుల్ దంపతులు గత జనవరిలో పదివేల రూపాయల వితరణతో గ్రైండర్ ను వనవాసికి బహూకరించారని, ఇదే క్రమంలో మరోమారు విద్యార్థుల అవసరాలను గుర్తించి వారు నిద్రించేందుకు బెడ్స్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువులపై దృష్టి సారించాలన్నారు. జీవితంలో ఎదిగేందుకు ఉపయోగపడేది చదివేనని, చదువుల ద్వారా జీవన విధానం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలు సమకూరినప్పుడే చదువులపై దృష్టి ఉంటుందని, ఈ సౌకర్యాలను సమకూర్చడంలో నిలయ కమిటీ విశేషంగా కృషి చేస్తోందని ప్రశంసించారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని వేగవంతంగా పరిష్కరిస్తున్నారని అన్నారు. విద్య, జీవన విధానంలో వెనుకబడిన వర్గాల కొరకు సంస్థ పనిచేస్తున్న తీరు అద్భుతం అని వెల్లడించారు. వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు దాతల మనోభావాలకు అనుగుణంగా చదువుకొని తమ బాధ్యతను నెరవేర్చారని పిలుపునిచ్చారు. సమాజం కొరకు ఆలోచించే సేవా భావం కలిగిన వారు మన మండలంలో ఉండటం సంతోషకరమని, గత కొంతకాలంగా విద్యార్థుల చదువులకు దాతలు స్పందిస్తున్న తీరు అద్భుతం అని పేర్కొన్నారు. విద్యార్దులకు అండగా నిలిచి వితరణలు అందిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ రవికుమార్, బీట్ ఆఫీసర్ బాలాజీ నిలయ కమిటీ సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ కమిటీ సభ్యులు లవన్ కుమార్ రెడ్డి నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి అటవీశాఖ బేస్ క్యాంప్ సిబ్బంది వెంకటేశ్వరరావు అశోక్ కార్తీక్ ప్రసాద్ పాల్గొన్నారు.



## గోదావరి పరివాహక ప్రాంతంలో మొసళ్ళ సంచారం

**అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై మేడ ప్రసాద్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:
బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఐటిసి నుండి వెలువడే మురికినీరు ప్రవాహం గోదావరి పరివాహక ప్రాంతంలో మొసళ్ళు సంచారం చేస్తున్నాయని చేపలు పట్టే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మేడాప్రసాద్ సూచించారు. ఇటీవల గోదావరి పరివాహక ప్రాంతం లోని ఐటీసీ ఊరికినే ప్రవహించే ప్రాంతంలో మొసళ్ళు విరివిగా తిరుగుతున్నాయని గేదెలు కాపర్లు గేదలు తిప్పే సమయంలో బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు.

## వైరా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను సన్మానించిన మాజీ మంత్రి పువ్వాడ

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం;



వైరా మున్సిపాలిటీకీ జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ కౌన్సిల్లర్లను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం లోని తన క్యాంప్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి, తిరుపతి శివ కుమారి, చిలక చిన్న కోటయ్య, కిన్నెర కృష్ణ, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని సునీత, నల్లమోతు శైలజ లను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ మిత్రపక్షాలు కలిసి పొత్తులతో అధికార పార్టీకి ఎదురొడ్డి పోరాడి విజయం సాధించామని ప్రజలు ఒకసారి పాలించే పాత్ర ఒకసారి ప్రతిపక్ష పాత్రను ఇస్తారని ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రతో కౌన్సిల్ లో ప్రజలు తరపున పోరాడాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ కి ఎదురులేదు అన్న వాళ్ళకి మనము గట్టిగా దీటుగా పోటీ ఇచ్చామని నేను బాధ్యత తీసుకున్న అని తెలిసి అధికార పార్టీ ఎన్ని ఎత్తులు వేసిన మన బీఆర్ఎస్ అభ్యర్థులు వెనకాడకుండా ఎదురు పోరాడన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల హంగ్ ఏర్పడిందని బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక స్థానాలు సాధించామని కొత్తగూడెం కార్పొరేషన్ కూడా హంగ్ రావడం వలన సింగరేణి బొగ్గు కుంబకోణానికి వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ మద్దతు తెలిపామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, జిల్లా నాయకులు మంజుల మదనలాల్, లకావత్ గిరిబాబు, మాజీ ఎంపిపి కృష్ణార్జునరావు, సీనియర్ నాయకులు విశ్వేశ్వర్రావు, వైరా మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షుడు సురేష్, సిపిఎం కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిపిఐ కార్యదర్శి ఎర్రా బాబు, నాయకులునాగభూషణం, కొత్త వెంకటేశ్వర్లు, సుధీర్, కిరణ్, ప్రసాద్, దొండపాటి రమేష్, బోసు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో యూరియా వైరస్

**యూరియా కొరతతో రైతుల వేదన...**

**ఫెర్టిలైజర్ యాప్ పేరిట కొత్త సమస్యలు..**

**యూరియా అందక..... రైతు కంట నీరు..**

**ఫెస్టిలైజర్ షాప్ లో దొరకని యూరియా బస్తాలు.....?**



**అధిక ఖర్చులతో భారంగా మారిన వ్యవసాయం. రైతులను నిట్ట ముంచుతున్న యూరియా వైరస్..... పంటల సాగుచేయలేని రైతన్న..... తెలంగాణ రాష్ట్రంలో యూరియా పంపిణీని పారదర్శకంగా చేయాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ రైతులకు ఊరటనివ్వడమే కాకుండా కొత్త సమస్యలను తెచ్చిపెట్టిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్ అమలులో ఉన్న లోపాలు, సాంకేతిక సమస్యలు, స్టాక్ లభ్యత లోపంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**

పాల్వంచ, ప్రభాతవార్త:
ప్రభుత్వం చెప్పినంతగా యాప్ రైతులకు స్నేహపూర్వకంగా లేదని రైతులు ఆరోపిస్తున్నారు. యాప్‌లో లాగిన్ కావడానికి భూమి పట్టా, పాసుపుస్తకం నంబర్లు లింక్ అయి ఉండాలి. లింక్ లేని రైతులు యాప్ వినియోగించలేకపోతున్నారు. లింక్ ఉన్న రైతులు కూడా షాప్ ఎంచుకున్నప్పుడు “స్టాక్ నిల్” అని చూపించడం వల్ల యూరియా పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యాప్ వాడకంలో సమస్యలుతెల్లవారుజామున 3 నుంచి 5 గంటల మధ్యలోనే బుకింగ్ చేసుకోవాల్సి రావడం రైతులకు అసౌకర్యంగా మారింది. బుకింగ్ చేసినా, షాపుల్లో యూరియా అందుబాటులో లేక రైతులు క్యూలలో నిలబడాల్సి వస్తోంది. సర్వర్ డౌన్, నెట్‌వర్క్ సమస్యలు, బుకింగ్ ఫెయిల్యూర్ వంటి సాంకేతిక సమస్యలు తరచుగా ఎదురవుతున్నాయి. చాలామంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్ లేకపోవడం, యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. ధరలు, పరిమితి సమప్రభుత్వ సొసైటీలలో యూరియా బస్తా ధర రూ. 265.50 కాగా, కొన్ని ప్రైవేట్ షాపుల్లో రూ. 350 వరకు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక ఎకరానికి ఒక్క బస్తా మాత్రమే ఇవ్వడం వల్ల పంటలకు సరిపోవడం లేదని వారు అంటున్నారు. బుక్ చేసిన యూరియా అందక రైతుల ఆగ్రహంపాల్వంచ ప్రాంతంలోని కొన్ని ఫెర్టిలైజర్ షాపుల్లో యాప్ ద్వారా బుక్ చేసిన యూరియా కూడా అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “యాప్ పనిచేయడం లేదు” అనే కారణంతో రైతులను తిరిగి పంపిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. రైతుల డిమాండ్‌యాప్ ఉద్దేశం అక్రమాలను అరికట్టడం, సక్రమ పంపిణీ చేయడం అయినప్పటికీ, అమలులో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని రైతులు కోరుతున్నారు. యాసంగి పంటల కాలంలో యూరియా కొరత తొలగించి రైతులకు సకాలంలో ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.